# వికాస్ పాలిటెక్నిక్ విద్యార్థుల డబల్ సంక్రాంతి బోనంజ

● వికాస్ విద్యాసంస్థల చైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి




**విస్సన్నపేట,జనవరి 17 (వార్తాప్రభ) :** స్థానిక వికాస్ పాలిటెక్నిక్ విద్యార్థులకు రెండు సంక్రాంతి పండుగలు వచ్చినట్లు అయిందని పాలిటెక్నిక్ విద్యార్థులను ఉద్దేశించి వికాస్ విద్యాసంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి మీడియా సమావేశంలో అన్నారు . వివరాలలోకి వెళితే ప్రపంచవ్యాప్తంగా తెలుగు కుటుంబాలు చేసుకునే భోగి,సంక్రాంతి, కనుమ పండుగ సంబరాలు ఒక ఎత్తు అయితే ప్రముఖ బహుళ జాతి సంస్థ మదర్ సన్ సుమీ వైరింగ్ ఇండియా లిమిటెడ్ (చెన్నై) ప్రాంగణ ఎంపికలలో 50 మంది ఎంపిక కావటం మరి ఒక సంక్రాంతి కానుక గా చెప్పుకోవచ్చని అని నర్సిరెడ్డి నరెడ్ల మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కె రమేష్, వైస్ ప్రిన్సిపాల్ జి వీరబాబు, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ చల్లా సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత శక్తివంతమైన హిందూ పాలకులలో ముఖ్యులు కృష్ణదేవరాయలు

●అఖిల భారత మహా సంఘం జాతీయ నాయకులు పి ఎల్ పి యాదవ్ ● ఘనంగా కృష్ణ దేవదాయ జయంతోత్సవం

**మార్కాపురం,జనవరి 17 (వార్తాప్రభ) :** దేశభాషలందు తెలుగు లెస్స అని పలికిన విజయనగర సామ్రాజ్య అధిపతి యాదవ కుల శ్రేష్ఠ శ్రీకృష్ణదేవరాయల వారి జయంతిని వారి చిత్రపటానికి పూలమాలతో అలంకరించి మార్కాపురం జిల్లా అఖిలభారత యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం అయినది. అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ నాయకులు పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ చంద్రవంశ క్షత్రియ రాజు అయినటువంటి శ్రీకృష్ణదేవరాయల వారు విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించినటువంటి చరిత్రను గురించి నొక్కి వక్కాణించారు ఈ విజయనగర సామ్రాజ్యం భారతదేశం లోని దక్కను పీఠభూమి ప్రాంతంలో ఉందని దీనిని 1336లో సంగమ రాజవంశానికి చెందినటువంటి మొదటి హరిహర రాయలు వారి సోదరులు మొదటి బుక్కరాయలు స్థాపించారు పౌరాణిక చరిత్ర ఆధారంగా వీరు ఇరువురు యాదవ్ వంశానికి చెందిన వారు అని పి ఎల్ పి యాదవ తెలియజేశారు కృష్ణదేవరాయల వారు తులువ రాజవంశానికి మూడవ పాలకులు సామ్రాజ్యాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లి అధ్యక్షత వహిస్తూ అతను చాలామంది భారతీయులకే ఒక చిహ్నంగా పరిగణించబడ్డాడు వారు బీజాపూర్ గోల్కొండ బహుమతి మరియు ఒడిస్సా లోని గజపతి సుల్తాను ఓడించడం ద్వారా భారతదేశ దీపకల్పంలో ఆధిపత్య పాలకుడిగా రూపాంతరం చెందాడని వారు తెలియజేశారు. మరియు శ్రీకృష్ణదేవరాయల వారు భారతదేశంలో ఉన్నటువంటి అత్యంత శక్తివంతమైన హిందూ పాలకులలో ఒకరిగా గుర్తించబడ్డారు ఆనాడు శ్రీకృష్ణ భగవానుడు ఈనాడు శ్రీకృష్ణదేవరాయలు ఇద్దరు యాదవ వంశంలో పుట్టారని నంది తిమ్మన



గారు తన పారిజాతాపహరణం లో తెలియజేశారు అని పిఎల్ పి ఆదోని తెలియపరిచారు లేదా అనేది విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు రచించినటువంటి ప్రసిద్ధ తెలుగు సాహిత్య రచన నీవు ఆ రచన తెలుగు సాహిత్యంలో ఒక ఉత్తమ రచనగా మిగిలిపోయిందని తెలియజేశారు శ్రీకృష్ణదేవరాయల వారి బిరుదులలో ముఖ్యమైనవి సాహిత్య సమరాంగన సార్వభౌమ ఆంధ్రభోజ కన్నడ రాజ్య రామ రమణ మూరు రాయర గండ అనగా మూడు రాజ్యాలకు అధిపతి అనియు యవన రాజ్య ప్రతిష్టాపనచార్యానీయు యాదవ కులాంబరద్యుమని అనగా యాదవ కులంలో సూర్యుడి లాంటివారు అని అర్థం అని వారు తెలియపరిచారు వారు కవిత్వానికి సాహిత్య పోషణకు ప్రసిద్ధి చెందారు కావున వారిని ఆంధ్రభోజ అని పేరు కూడా వచ్చింది అని తెలియపరిచారు తులవ వంశం విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన మూడో వంశం కర్ణాటకలోని తెలుగు రాష్ట్రంలో వీరి జన్మస్థలం అయినందున సులువ వంశం అనే పేరు వచ్చింది వారికి హరిహర రాయలు 1342 తురునాడు ను జయించినప్పటి నుండి ఈ వంశస్థులు విజయనగర ఆస్థానంలో రాజు ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. వీరందరూ కూడా యాదవ్ వంశానికి చెందిన వారిని చరిత్ర చెబుతుందని శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవస్థానం కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు తెలియజేశారు. ఈ యొక్క తొలివ వంశానికి మూలపురుషుడు తిమ్మరాజు అనియు ఇతని కొడుకు ఈశ్వర నాయకుడనియు గంగరాజు తెలియజేశారు. ఇంతటి ప్రతిష్ట కలిగినటువంటి శ్రీకృష్ణదేవరాయల వారి యొక్క జన్మదిన కార్యక్రమాన్ని యాదవులే కాకుండా యావత్ తెలుగు ప్రజలందరూ కూడా నిర్వహించుకోవాల్సినటువంటి పరిస్థితి ఉందని ఆయన తెలియజేశారు... ఈ కార్యక్రమంలో కాటమరాజు దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్ అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, కడియం అల్లూరయ్య యాదవ్ పిన్నిక చక్రపాణి యాదవ్ తాళ్ల అల్లూరి కుమార్ యాదవ్, డా.పొట్టేళ్ల శ్రీకాంత్ యాదవ్,బాల ఆంజనేయులు యాదవ్, గోసు సుబ్బారావు యాదవ్ తదితరులు పాల్గొని శ్రీకృష్ణదేవరాయ యాదవ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు...

# కృష్ణదేవరాయలు జన్మదినాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించాలి

● ఘనంగా కృష్ణదేవరాయ జయంతోత్సవం.






**విజయవాడ, జనవరి 17 (వార్తాప్రభ) :** చంద్ర వంశ క్షత్రియ యాదవ రాజు శ్రీకృష్ణదేవరాయలు వారి జయంతి సందర్భంగా విజయవాడ నగరం నందు రాజీవ్ గాంధీ పార్కు ఎదురుగా కృష్ణానది ఒడ్డున ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహం దగ్గర యాదవ్ పెద్దలు లాకా వెంగళరావు యాదవ్, కుర్రా శ్రీనివాస్ యాదవ్, పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవరాయలు వారి పరిపాలన సువర్ణ యుగమని ఆయన చేసిన దానధర్మాలు, కళాపోషణ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలను వక్తలు కొనియాడారు.. ఈ సందర్భంగా ఆ మహనీయుని జయంతినీ రాష్ట్ర పండుగ గా జరపాలని రాజధాని ప్రాంతంలో భూమిని కేటాయించి ఆయన స్మృతి వనం, మ్యూజియం, లైబ్రరీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ నాయకులు డా.పవన్ యాదవ్, దూది బ్రహ్మయ్య యాదవ్, చింతా నాగమణి యాదవ్,రావిపాటి శివ, జొన్నలగడ్డ, మాదాల వెంకటేశ్వరరావు యాదవ్, కుర్రా కొండయ్య యాదవ్, పెద్దిపూడి వెంకట్రావు, పెద్దిపూడి శంకర్రావు, పుట్టా అమర్ యాదవ్, చింతల కృష్ణా, వీర వర ప్రసాద్ యాదవ్ దానబోయిన మరియు శ్రీరామ్ నాగమల్లేశ్వరరావు లు పాల్గొని పుట్టినరోజు వేడుకలు విజయవాడలో ఘనంగా జరిపారు.

# మెరుగైన ఆరోగ్యం కోసం యోగాతో నిత్య కృత్యాలు ప్రారంభం కావాలి: యోగా ట్రైనర్ కాగిత ఉష

**పెడన,జనవరి 17 (వార్తాప్రభ) :** ప్రముఖ యోగ ట్రైనర్ మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ పెడనశాఖఆధ్వర్యంలో.. విశ్వభారతి హైస్కూల్లో ఈ నెల 10 వ తేదీ నుండి నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణా తరగతులు ముగింపు కార్యక్రమము సందర్భముగా మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధులు ప్రముఖ యోగ ట్రైనర్ కాగిత ఉష ని ఘనముగా శాలువ, జ్ఞాపిక తో సత్కరించారు. మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ పెడన శాఖ అధ్యక్షులు పేరిశెట్టి నాగరవి మాట్లాడుతూ యోగామనజీవనకార్యక్రమములోభాగముగామార్చుకోవాలన్నారు. మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ పెడన శాఖ చైర్మన్, విశ్వభారతి హైస్కూల్ ఎ.వి. జి.ఎస్. ఆర్. ప్రసాద్ ( గౌరీ) మాట్లాడుతూ విద్యార్థులలో పరీక్షల వల్ల ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించడానికి యోగా ఉపకరిస్తుంది అన్నారు. మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ పెడన శాఖ కో చైర్మన్ పూటుకూరి సుబ్బారావు మాట్లాడుతూ నిత్యం యోగా ప్రాక్టీస్ చేయడం వల్ల మానసిక ప్రశాంతత,జ్ఞాపక శక్తి,ఏకాగ్రత అభివృద్ధి చెందుతాయని




అన్నారు. యోగా ట్రైనర్ కె ఉష మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడటంలో యోగా పాత్ర ప్రముఖమైనదన్నారు. నిత్యం యోగా సాధన ద్వారా మనిషి ఆయు ప్రమాణం పెరుగుతుంది అని మన పూర్వీకుల నుండి మనం తెలుసుకోవచ్చు అన్నారు. తరగతులకు హాజరైన విద్యార్థిని అస్మ తాము శిక్ మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధులు ఆమెను ప్రత్యేక బహుమతితో అభినందించారు. విద్యార్థులలో యోగా పట్ల ఒక పూర్తి అవగాహన కల్పించిన ప్రముఖ యోగ ట్రైనర్ కె ఉష ని ప్రత్యేకముగా అభినందించిన ఈ కార్యక్రమములో మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ పెడన శాఖ చైర్మన్ ఎ.వి.జి.ఎస్. ఆర్ ప్రసాద్(గౌరీ) కో చైర్మన్ పూటుకూరి సుబ్బారావు ప్రధాన కార్యదర్శి కాగిత శంకర సాంబశివరావు కోశాధికారి కొట్టు కోటేశ్వరరావు మానవత సభ్యులు అబ్దుల్ కుర్షిద్ బేగం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మహానేత కామ్రేడ్ జ్యోతిబసు 16వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

జ్యోతిబసు ఉద్యమ స్ఫూర్తితో లేబర్ కోడ్ లపై పోరాడాలి



**కాకినాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** మహానేత కామ్రేడ్ జ్యోతిబసు 16వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం సుందరయ్య భవన్ లో ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జి. బేబీ రాణి, నగర కమిటీ సభ్యుడు కె. సత్తిరాజు లు ముందుగా జ్యోతిబసు చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సీనియర్ నేత దువ్వ శేష బాబ్జి మాట్లాడుతూ ఉన్నత కుటుంబంలో జన్మించి, లండన్ లో విద్యను అభ్యసించిన జ్యోతిబసు కష్టజీవుల శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటూ ఎర్రజెండా చేతపట్టి భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషించారన్నారు. రైల్వే కార్మికుల యూనియన్ నిర్మించడమే కాకుండా అనేక కార్మిక సంఘాలను నడిపించిన జ్యోతి బసు సిఐటియు వ్యవస్థాపక అఖిలభారత ఉపాధ్యక్షులుగా పని చేశారని తెలిపారు. 1977 నుంచి 2000 వరకు విరామం లేకుండా 23 సంవత్సరాలు పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సేవలందించి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. ఆయన ముఖ్యమంత్రి గా ఏర్పడిన వామపక్ష ప్రభుత్వం భూసంస్కరణలు అమలు చేసి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలు చేయడానికి ఆ ప్రభుత్వం నికరంగా పనిచేసిందన్నారు. జి. బేబిరాణి మాట్లాడుతూ జ్యోతిబసు నిర్మించిన కార్మికోద్యమ స్ఫూర్తితో నేడు కార్మిక వర్గానికి ప్రమాదంగా ఉన్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఉద్యమం సాగించాలన్నారు. ఫిబ్రవరి 12వ తేదీన జరగబోతున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుతున్నామన్నారు. జ్యోతి బసు స్ఫూర్తితో సిపిఎం కార్యకర్తలు కష్టజీవులకు అండగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం. రాజశేఖర్ , నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలకా వెంకటరమణ, కె.నాగజ్యోతి, నాగాబత్తుల సూర్యనారాయణ లతోపాటు మేడిశెట్టి వెంకటరమణ, ఎం. హరినాథ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల బిరుల్లో చోరాగ్రేసరులు



**తిరువూరు,జనవరి 17 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గం లో కోడి పంధాలకు వచ్చిన వారికీ పందాల్లో కంటే దొంగల కారణం గా ఎక్కువ నష్టం జరిగింది. ఊటుకూరు బరిలో 10కి పైగా ద్విచక్ర వాహనాలు దొంగల పాలు కాగా, దాదాపు అన్ని బిరులలో 50 కు పైగా వాహనాలు అదృశ్యమయ్యాయి. పందాల నిర్వాహకులు వాహనాల పార్కింగ్ కు డబ్బులు వసులు చేసినా వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోక పోవడంతో దొంగల పాలయ్యాయని బాధితులు చెబుతున్నారు. వాహన యజమానులకు సమాధానం కూడా చెప్పకుండా నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తున్న పందెం బిరుల నిర్వాహకులపై చర్యలు తీసుకుని బాధితులకు పరిహారం ఇప్పించాలని కోరుతున్నారు.

# ఎమ్మెల్యే నిర్ణయాన్ని స్వాగతిస్తున్న రైతు బజార్ వ్యాపారస్తులు

**తిరువూరు,జనవరి 17 (వార్తాప్రభ) :** తిరువూరు గత ప్రభుత్వం లో ఐదు సంవత్సరాలు రైతు బజార్లో కొంతమంది సొసైటీ దుకాణ దారులు ఐదు సంవత్సరాలు షాపులు మారకుండా వ్యాపారం కొనసాగించారు రైతు బజార్లో చాలామంది దుకాణదారులు మాకు అన్యాయం జరిగింది అని ఎమ్మెల్యేగా కొలికపూడి శ్రీనివాసరావు దృష్టికి కొంతమంది వ్యాపారస్తులు సార్ కొంతకాలంగా రైతు బజార్లో షాపులకు చీటీలు వేయకుండా మాకు అన్యాయం జరిగిందని అని ఎమ్మెల్యే దృష్టి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే రైతు బజార్లో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలాగా నాకు అందరూ సమానమే అని అన్ని షాపులకు ప్రతివారం చీటీలు వేయించడంతో ఎమ్మెల్యే గారు తీసుకున్న నిర్ణయం మాకు సంతోషంగా




ఉందని రైతు బజార్ వ్యాపారస్తుల హర్షవర్తపరుస్తున్నారు

# "మట్టి పరిమళం" గద్వాల సోమన్న పుస్తకావిష్కరణ




**తిరుపతి,జనవరి 17 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్న విరచిత "మట్టి పరిమళం" " పుస్తకావిష్కరణ పిల్లల ప్రపంచం, సైన్స్ సెంటర్, తిరుపతిలో "సాహితీ సంక్రాంతి -బాలానందం -బాలసాహితోత్సవం" సందర్భంగా ఘనంగా జరిగాయి. ఈ సభకు వక్తగా వెళ్లిన కవి సోమన్న తన పుస్తకాలను సభాధ్యక్షులు డా. కిట్టన్న, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత గంగిశెట్టి శివకుమార్, యువశ్రీ మురళీ, విద్వాన్ గోవిందయ్య, కళాపోషకులు ఏ. ఎల్. కృష్ణారెడ్డి, పిళ్ళై చంద్రశేఖర్ మరియు విచ్చేసిన ప్రముఖుల చేతుల మీద ఆవిష్కరణలు జరిగించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత పెంచల్ దాస్, గరిమెళ్ల అశోక్, ఆర్. సి. కృష్ణస్వామిరాజు,పుల్లా రామాంజనేయులు,చక్రపాణి మరియు అతిరథ మహారథుల.. పాల్గొన్నారు. అనంతరం బహు గ్రంథకర్త, వక్త, బాలసాహిత్యవేత్త గద్వాల సోమన్నను సత్కరించారు.

# స్త్రీ నిధి పథకం ద్వారా మహిళలు ఆర్థిక సాధికారతను సాధించాలి - టిడిపి నేత గోపు



**మచిలీపట్నం,జనవరి 17 (వార్తాప్రభ) :** కానూరు పంచాయతీ లోని కానూరు గ్రామం లోని కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్త్రీ నిధి పథకం క్రింద 5 గ్రూప్ లకు 25,50,000 రూపాయలను మంజూరు చేశారు . స్త్రీ నిధి పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రవేశపెట్టిన పథకం, దీని కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు తక్కువ వడ్డీకి ఈ పథకం ద్వారా మహిళల వ్యాపార, వ్యక్తిగత అవసరాలకు ఉపయోగపడుతుంది అని అన్నారు. మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాల (స్వయం సహాయ బృందాలు) సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. తక్కువ వడ్డీకి రుణాలు అందిశీ చారు. మహిళలు సొంతంగా వ్యాపారాలు చేసుకోవడానికి, ఇతర ఆర్థిక అవసరాల కోసం ఈ రుణాలు ఉపయోగపడతాయి. జిల్లాలోని స్త్రీ నిధి సంబంధిత ప్రభుత్వ అధికారులను ఈ పథకం ద్వారా రుణాలు మంజూరు చేశారు. ఋణం పొందిన మహిళలు తక్కువ వడ్డీతో, సులభమైన వాయిదాలలో చెల్లించవచ్చు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాజు గోవింద్, పీత రాము , వెల్ఫేర్ శ్యామ్, విజయ్ బుకుకీపర్ లక్ష్మీ, ఆది లక్ష్మీ, నాగ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన ప్రమాదం



**విస్సన్నపేట,జనవరి 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సిఎస్ఐ చర్చి రోడ్డులో సుదీర్ఘకాలంగా డ్రైనేజీ పూడి ఉండటంతో అటువైపు వెళుతున్న ఇటుకురాళ్ల ట్రాక్టర్ అదుపుతప్పి స్వల్ప ప్రమాదానికి లోనైనది. పూడిపోయి అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ నందు లోడ్ టాక్టర్ టైరు జారీ వెళ్లడంతో త్రుటిలో ప్రమాదం తప్పినట్లు పరిసర ప్రాంత వాసులు అనుకుంటున్నారు. డ్రైనేజీని బాగు చేయాలని పరిసర ప్రాంత వాసులు కోరుతున్నారు. రెవెన్యూ ఆరోగ్య శాఖ ఉద్యోగులు అదే రోడ్డులో నివసించటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.


# లండన్ లో మాన్విత్ సాయికృష్ణ జన్మదిన వేడుకలు

● వేంకటేశ్వర స్వామి వారికి తీర్థం వెండి గిన్నెలు సమర్పించిన వడ్డి వాసవీ



**హనుమాన్ జంక్షన్,జనవరి 17 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం కు ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు వడ్డి వాసవీ దేవి లక్షా 15 వేల రూపాయల విలువైన అరకేజి వెండి రెండు తీర్థం గిన్నెలను స్వామి వారికి అందజేశారు. లండన్ లో ఉన్న తన మనుమడు పసుపులేటి మాన్విత సాయి కృష్ణ 9 వ పుట్టినరోజు సందర్భంగా ఇవి స్వామి వారికి సమర్పిస్తూ దేవాలయ అర్చకులకు అందజేశారు. సాయి కృష్ణ తల్లిదండ్రులు మణి రత్న దీపిక,భవానీ శంకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం దాత వడ్డి వాసవీ దేవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ట్రస్టీలు కాకాని అరుణ బాబు,తవ్వా పూర్ణ చంద్రరావు,జెడ్ పి టి సి మాజీ సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్, వేమూరి హరిణి,శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు అక్కపోలు సునీత,వడ్డి రాఘవ,వడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరులోని హిమజా కిరాణా షాపులో చోరీకేసు చేదించిన పోలీసులు..



**ఏ కొండూరు,జనవరి 17 (వార్తాప్రభ) :** ఏ కొండూరు (మం) కోడూరు గ్రామానికి చెందిన కట్టా రామాంజనేయ ముద్దాయి అరెస్ట్.. నిందితుడు గతంలో పలు కేసుల్లో నేరస్తుడిగా ఉన్నట్లు గుర్తింపు. అపహరించిన 1లక్ష సొమ్ము స్వాధీనం,ముద్దాయిని రిమాండ్ కి తరలించిన పోలీసులు..

# సోలాపూర్ మున్సిపాలిటీలో పల్లెర్ల బిడ్డ ఘనవిజయం

**కార్పొరేటర్‌గా గుర్రం సత్యనారాయణ**

**మహారాష్ట్ర రాజకీయంలో మెరిసిన తెలంగాణ తేజం**

**యాదాద్రి భువనగిరి జిల్లా పల్లెర్ల గ్రామంలో వెల్లివిరిసిన సంబరాలు**



**హైదరాబాద్, జనవరి 17, (వార్తాప్రభ) :** మహారాష్ట్రలోని సోలాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలంగాణకు చెందిన పద్మశాలి బిడ్డ గుర్రం సత్యనారాయణ రామస్వామి సంచలన విజయం సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం, పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్రం రామయ్య కుమారుడైన సత్యనారాయణ.. వ్యాపార రీత్యా చాలా కాలంగా సోలాపూర్‌లో స్థిరపడ్డారు.

**విజయం వెనుక ప్రజాసేవ:** భారతీయ జనతా పార్టీ (బిజెపి) అభ్యర్థిగా సోలాపూర్ నగరపాలిక 13వ వార్డు నుండి బరిలోకి దిగిన సత్యనారాయణ, తన ప్రత్యర్థులపై భారీ ఆధిక్యంతో గెలుపొందారు. నిత్యం స్థానిక ప్రజలతో మమేకమవ్వడం, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండడం ఆయన విజయానికి ప్రధాన కారణమయ్యాయి.

**ధర్మ రక్షణలో ముందు వరుస:** వ్యాపారవేత్తగానే కాకుండా, సనాతన ధర్మంపై మక్కువతో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం సత్యనారాయణకు స్థానికంగా మంచి గుర్తింపు తెచ్చింది. ఆయన సేవా గుణాన్ని గుర్తించిన బీజేపీ అధిష్టానం టికెట్ కేటాయించగా, ప్రజలు ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించి కార్పొరేటర్‌గా పట్టం కట్టారు. తెలంగాణ బిడ్డ పరాయి రాష్ట్రంలో గుర్తింపు పొంది ప్రజాప్రతినిధిగా ఎన్నికవ్వడం పట్ల పల్లెర్ల గ్రామస్తులు మరియు పద్మశాలి సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేస్తోంది.

# 40వ డివిజన్ అభివృద్ధికి 'రాచకొండ శ్యామల' సంకల్పం!!

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అడుగులు
- సేవలో ముందు - అభివృద్ధిలో తోడు
- ప్రజల చెంతకు పాలన.... మహిళా సాధికారత లక్ష్యం
- నిరంతర అందుబాటు...ప్రజల ఆశీర్వాదం.. అభివృద్ధికి శ్రీకారం



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 17 (వార్తాప్రభ ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగుతున్న వేళ, రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 40వ డివిజన్ రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఈ డివిజన్ బీసీ మహిళకు రిజర్వ్ అయిన నేపథ్యంలో, స్థానికంగా మంచి పట్టున్న నాయకురాలు రాచకొండ శ్యామల కోటేశ్వర్లు కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సంపూర్ణ సహకారం, ఆశీస్సులతో ఆమె ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. డివిజన్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, ప్రజల కష్టసుఖాల్లో తోడుండే "ఇంటి ఆడబిడ్డగా" ఆమెకు స్థానికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. "మీ ఇంటి బిడ్డగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాను" అని ఆమె ప్రజలను కోరుతున్నారు. 40వ డివిజన్ ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. డివిజన్ భవిష్యత్తు కోసం, సంక్షేమం కోసం అందరం ఏకమై రాచకొండ శ్యామల కోటేశ్వర్లుని గెలిపించుకుందాం అని స్థానిక మద్దతుదారులు పిలుపునిచ్చారు.

# శ్రీ వేంకటేశ్వరాలయ క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరణ...





**గుడ్లవల్లేరు:జనవరి 17 (వార్తాప్రభ ప్రతినిధి)** డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వరాలయ నూతన సంవత్సర క్యాలెండర్లతో పాటు డైరీలను దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు స్వామివారి సన్నిధిలో ఆవిష్కరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులకు ఆ క్యాలెండర్లను పంచిపెట్టారు. కార్యక్రమంలో మెయిల్ సీఈఓ పురిటిపాటి సుబ్బారెడ్డి, గ్రామ మాజీ సర్పంచి పురిటిపాటి వీరారెడ్డి, ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ, పురిటిపాటి సత్యనారాయణరెడ్డి, పామిరెడ్డి వాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ రిజర్వేషన్ల ఖరారు!!

- ఎస్సీ జనరల్‌కు మేయర్ పీఠం
- ఆశావహుల్లో గుబులు.. కొత్త ముఖాలకు ఛాన్స్
- మొదలైన రాజకీయ పార్టీల వ్యూహ ప్రతివ్యూహాలు
- గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చేలా కసరత్తులు

| కేటగిరీ | డివిజన్ సంఖ్య |
|---|---|
| జనరల్ మహిళా | 1, 4, 7, 15, 16, 17, 19, 21, 24, 26, 29, 31, 32, 34, 42, 55 |
| జనరల్ (General) | 2, 3, 5, 18, 20, 23, 25, 37, 45, 49, 50, 52, 54, 57 |
| ఎస్సీ మహిళా (SC-W) | 6, 8, 11, 22, 36, 48 |
| ఎస్సీ జనరల్ (SC-G) | 9, 33, 38, 41, 43, 44, 46 |
| బీసీ మహిళా (BC-W) | 13, 27, 35, 39, 40, 51, 56, 60 |
| బీసీ జనరల్ (BC-G) | 10, 12, 28, 30, 47, 53, 58, 59 |
| ఎస్టీ (ST) | 14 |

**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 17 (వార్తాప్రభ ప్రతినిధి)** మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి డివిజన్ల వారీగా రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్ శనివారం అధికారికంగా వెల్లడించారు. ఈ రిజర్వేషన్ల ప్రకటనతో అభ్యర్థుల ఎంపికపై స్పష్టత రావడంతో ఆశావహుల్లో సందడి మొదలైంది. అత్యంత కీలకమైన మేయర్ పదవిని 'ఎస్సీ జనరల్' కేటగిరీకి కేటాయించారు. దీనివల్ల రామగుండం రాజకీయ సమీకరణాల్లో పెను మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఈ రిజర్వేషన్ల ప్రకటనతో ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ తమ అభ్యర్థుల వేటను ముమ్మరం చేశాయి. తమ సామాజిక వర్గాలకు కేటాయించిన డివిజన్లలో పట్టు సాధించేందుకు నేతలు ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తున్నారు. కొందరు ఆశావాహుల్లో మాత్రం రిజర్వేషన్ల ప్రక్రియ అనుకూలించక తీవ్ర నిరాశలో ఉన్నట్లు బహిరంగ సమాచారం. మొత్తం 60 డివిజన్లకు సంబంధించి మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.




# అభివృద్ధి పథంలో రామగుండం!!

- విమర్శలకు అభివృద్ధే పనులే సమాధానం
- వరంగల్, కరీంనగర్‌లకు దీటుగా రామగుండం అభివృద్ధి
- వైద్య విప్లవం.... విద్యారంగంలో మార్పు
- 16 వేల కోట్ల విద్యుత్ ప్రాజెక్టులతో ఉపాధి కల్పన
- 20.70 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 17 (వార్తాప్రభ ప్రతినిధి)** "రాజకీయ విమర్శలకు తాను చేసే అభివృద్ధి పనుల ద్వారానే సమాధానం చెప్తాను" అని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. శనివారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో సుమారు 20.70 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ........ 8 ఇంక్లైన్ కాలనీలో రూ. 30.00 లక్షలతో నిర్మించనున్న డైలీ మార్కెట్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, గోదావరిఖని చౌరస్తాలో రూ. 50.00 లక్షలతో ఏర్పాటు చేసిన అత్యాధునిక వీధుల పేర్ల సూచిక బోర్డులను ప్రారంభించామని,రామగుండం పరిధిలో రూ.20.00 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి రోజుకు 18 గంటలు శ్రమిస్తున్నాను అని వరంగల్, కరీంనగర్ వంటి నగరాలకు దీటుగా రామగుండాన్ని తీర్చిదిద్దడమే తన ధ్యేయం అని అన్నారు. మౌలిక సదుపాయాలు, వైద్య రంగం, విద్య, పారిశ్రామిక అభివృద్ధితో పాటు రామగుండంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రెండేళ్ల స్వల్ప కాలంలోనే నగరం ఎంతో మార్పు చెందిందని, జరుగుతున్న అభివృద్ధిని చూడలేక విమర్శలు చేయడం తగదని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్.ఇ. గురువీర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, సెక్రెటరీ ఉమా మహేశ్వర్, నాయకులు మనాలి రాజ్ ఠాకూర్, మహంకాళి స్వామి అలాగే ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# "వార్త ప్రభ" యందు జగము వర్ధిల్లుతున్నది

**జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్.**



**జవహర్ నగర్ జనవరి 17: (వార్తా ప్రభ)** వార్త ప్రభ యందు జగము వర్ధిల్లుతున్నదని, అక్షరం మాది అక్షరాయుధం మీది అంటూ వార్తా ప్రభ దినపత్రిక వెలుగొందుతున్నదని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. వార్తా ప్రభ దినపత్రిక నూతన 2026 సంవత్సరపు కాలమాలని రెడ్డి శెట్టి శ్రీనివాస్ కార్యాలయంలో శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సమస్యలపై వార్తలను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న వార్త ప్రభ దినపత్రిక యాజమాన్యానికి ఈ సందర్భంగా శుభాభినందనలు తెలిపారు. వార్త యందు జగము వర్ధిల్లుతున్నదని ఆ వార్తలే దేశానికి కాక ప్రపంచానికి అవసరమని వార్త లేనిదే కాలమే లేదని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వార్తాపత్రికలు టెక్నాలజీ పరంగా అభివృద్ధి చెందుతూ ఎప్పటికప్పుడు తాజా వార్తలు అందించడంలో ముందు వరుసలో ఉండడం శుభ పరిణామం అన్నారు. వార్తలలో విశ్వసనీయత, సార్వజనీయత, సప్రమాణత, నిర్దిష్టత, తదితర అంశాలు ఉన్నప్పుడే ఆ వార్తకు ప్రజాభిమోదము లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జమాల్ పూర్ నవీన్, బాబు, వార్తా ప్రభ పాత్రికేయులు వెంకటేష్, జర్నలిస్టులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంచికల్ పహాడ్ ఘాతుకం సభ్య సమాజానికే సిగ్గుచేటు

- నాలుగేళ్ళ చిన్నారి బాలికపై అత్యాచారం అమానుషం.
- కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల డిమాండ్.



**జవహర్ నగర్, జనవరి 17: (వార్తా ప్రభ)** ఐదురోజుల కిందట యాదాద్రి భువనగిరి జిల్లా, పెంచికల్ పహాడ్ లో 60 సంవత్సరాల కామందుడైన వృద్ధుడు నాలుగు ఏళ్ళ చిన్నారి బాలికపై జరిగిన అత్యాచారాన్ని ప్రజా సంఘాలకు చెందిన ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి, పిఓడబ్ల్యూ (విముక్తి) రాష్ట్ర కన్వీనర్ పెర్క సునీత, తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర నాయకులు తుమ్మ రాణి, టియుజేఏసి మహిళా విభాగం రాష్ట్ర నాయకులు సన్వాల సుచరిత శనివారం రోజు పంపిన ఒక పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. 2026, జనవరి-17 న మేడ్చల్, జవహర్ నగర్ జీహెచ్ఎంస్, బాలాజీనగర్ లో భువనగిరి మండలంలో చిన్నారి పై జరిగిన అత్యాచార ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ప్రజా సంఘాల సమావేశం జరిగింది. పెంచికల్ పహాడ్ కు చెందిన గ్రామ పెద్ద మనిషిగా, వామపక్ష పార్టీకి చెందిన స్థానిక నాయకుడిగా పేరున్న 60 సంవత్సరాల వ్యక్తి, ఇలాంటి దుర్మార్గమైన అమానుష ఘాతుకానికి పాల్పడడాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. సభ్య సమాజాన్ని తలదించుకునేలా వ్యవహరించిన ఇలాంటి వ్యక్తుల పట్ల ప్రభుత్వం, పోలీసులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. వెంటనే సంభందిత బాధిత చిన్నారి కుటుంబాన్ని ఆదుకునేలా జిల్లా ప్రభుత్వ అధికారులు యుద్ధ ప్రాతిపదికన అన్ని విధాల తగిన ఆర్థిక, విద్య, వైద్యం, డబుల్ బెడ్ రూం, మూడెకరాల ప్రభుత్వ భూమి లాంటి చేయుత మరియు ఇతర సహాయ సహకారాలు అందేలా చూడాలని కోరారు. చాక్ లేట్స్, బిస్కెట్లు, ఆట వస్తువులు లాంటి ఆశ చూపి, ముక్కుపచ్చలారని అమాయక పసి పిల్లలపై అత్యాచారాలు, హత్యలు మానవత్వానికే మాయని మచ్చ అని అన్నారు. చావు బ్రతుకుల మధ్య ఉన్న చిన్నారి విషయాన్ని, కుటుంబ ఆవేదనను తెలంగాణ ఉద్యమ మహిళా విభాగం వేలుగులోకి తీసుకొచ్చి, సకాలంలో పాపకు వైద్యం అందేలా బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన బాకారం లావణ్య కు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# కనులపండువగా శ్రీ సీతారామ కళ్యాణం...



**గుడ్లవల్లేరు:జనవరి 17:(వార్తా ప్రభ)** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సుందరకాండ పారాయణ మహోత్సవం సందర్భంగా సీతారామ కల్యాణం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. సీతారామ కల్యాణోత్సవం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కష్ణారెడ్డి, సుధారెడ్డి పర్యవేక్షణలో కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ, పీవీ సుబ్బారెడ్డి, సుమలత, పీ నాగిరెడ్డి, ప్రసన్న, రాకేష్ రెడ్డి, హరిణి, వారి బంధువులు మిత్రులతో పాటు పెద్దసంఖ్యలో భక్తులు ఈ కల్యాణంలో పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

**కాప్రా నాయక్ నగర్ బంజారా(ఎస్టీ)కాలనీలో మ్యాన్ హోల్లను శుభ్రంచేయించిన**

## మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్.



**కాప్రా, జనవరి 17:(వార్తా ప్రభ)** సీనియర్ కాంగ్రెస్ నాయకులు- మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ శనివారం కాప్రా నాయక్ నగర్ బంజారా(ఎస్టీ)కాలనీలో భూగర్భ డ్రైనేజి మ్యాన్ హోల్ లలో మురుగు నీరు నిండి రోడ్లపై పొంగిపోర్లుతుండటంతో సంబంధిత అధికారులకు సమాచారమిచ్చి, మురుగు శుభ్రపరుచు వాహనం తెప్పించి, వారి సిబ్బందితో మ్యాన్ హోల్లను శుభ్రం చేయించారు. తమ కాలనీలో మురుగునీరు రోడ్లపై పొర్లడంతో మురుగు నీరు ఇళ్లలోకి, రోడ్లపైకి చేరి దురవాసనతో ఇబ్బందులు పడుతున్న విషయం విఠల్ నాయక్ కి తెలపడంతో వారు వెంటనే స్పందించి సిబ్బందితో శుభ్రం చేయించారని నాయక్ నగర్ బంజారా(ఎస్టీ)కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు విఠల్ నాయక్ కి ధన్యవాదములు తెలిపారు.

# 4వ డివిజన్ అభివృద్ధికి "మౌనిక రాజు" అంకితం!!

- ప్రజా సేవలో మీ ఇంటి ఆడబిడ్డగా ముందడుగు
- కష్ట పడుతున్నాం ప్రజలారా మద్దతు ఇవ్వండి
- పదవి కోసం కాదు, ప్రజల సేవ కోసం
- సమస్యల పరిష్కారమే లక్ష్యం..డివిజన్ ప్రగతే సంకల్పం



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 18 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా 4వ డివిజన్ జనరల్ మహిళా రిజర్వేషన్‌గా మారిన నేపథ్యంలో, స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కంకణాల మౌనిక రాజు కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. "కష్టపడుతున్నాం.. ఆదరించండి - ప్రజా సేవనే పరమావధి" అనే నినాదంతో ఆమె ప్రజల ముందుకు వస్తున్నారు. కేవలం అభ్యర్థిగా కాకుండా, డివిజన్‌లోని ప్రతి కుటుంబంలో ఒక సభ్యురాలిగా కలిసిపోతూ అందరి అండదండలు కోరుతున్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే తత్వమే తన బలమని ఆమె పేర్కొంటున్నారు. 4వ డివిజన్ అభివృద్ధి చెందాలంటే సమర్థవంతమైన నాయకత్వం అవసరమని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని మౌనిక రాజు స్పష్టం చేస్తున్నారు. తమ డివిజన్ బిడ్డకు ఆశీర్వాదం అందించి, భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభిమానులు, మద్దతుదారులు కోరుతున్నారు.

# వేంకటేశ్వరునికి మొక్కులు తీర్చుకున్న భక్తులు....



**గుడ్లవల్లేరు:జనవరి 18 (వార్తాప్రభ ప్రతినిధి)** డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తుల సందడి అధికమైంది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తిప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# ఎడిటోరియల్

## సిక్కోలులో అబ్బాయిల రాజకీయ జోరు

ఉత్తరాంధ్రాలో శ్రీకాకుళం ప్రత్యేకమైనది రాజకీయంగా కీలకమైనది, చైతన్యమైనది కూడా. ప్రజలు విస్పష్టంగా తీర్పు చెబుతారు. ఎక్కువగా ప్రజా సమస్యల మీద పనిచేసే వారి పక్షమే జనాలు ఉంటారు. అంతే కాదు ఎంతో ఆదరించిన వారే తమకు నచ్చకపోతే తీసి పక్కన పెడతారు. అలాంటి శ్రీకాకుళంలో ఎన్నో పార్టీలు వచ్చినా టీడీపీ మాత్రం తన విశిష్టతతో బలంగా మారింది. ఇక కాంగ్రెస్ ఓటు బ్యాంక్ ని తన వైపు తిప్పుకుని వైసీపీ సైతం పటిష్టంగా ఉంది.ఇక శ్రీకాకుళం జిల్లాలో బాబాయ్ మంత్రి అచ్చెన్నాయుడు కింజరాపు కుటుంబంలో పెద్దగా టీడీపీ రాజకీయాలను నడిపిస్తున్నారు. దివంగత ఎర్రన్నాయుడు వారసుడిగా అబ్బాయి రామ్మోహన్ నాయుడు సైతం తండ్రికి తగ్గ తనయుడిగా ఎదుగుతూ కేంద్ర మంత్రి స్థాయికి చేరుకున్నారు. టీడీపీ రాజకీయాల్లో ఈ ఇద్దరూ తన హవా చాటుతున్నారు. దాంతో పాటుగా కింజరాపు కుటుంబం మీద టీడీపీ అధినాయకత్వం పెద్ద బాధ్యతలు ఉంచింది. వైసీపీలో సీన్ : ఇక వైసీపీలో చూస్తే ధర్మాన కుటుంబం మీద కీలక బాధ్యతలను అధినేత వైఎస్ జగన్ మోపారు. ఆయన పార్టీ ఆవిర్భావం నుంచి ధర్మాన క్రిష్ణదాస్ నే ఎక్కువగా నమ్మారు. ఆయనే తొలుత కాంగ్రెస్ కి రాజీనామా చేసి వైసీపీలో చేరారు ఉప ఎన్నికల్లో గెలిచి సత్తా చాటారు, 2014లో ఓడినా 2019లో బంపర్ విక్టరీ కొట్టి ఏకంగా ఉప ముఖ్యమంత్రి అయిపోయారు. ఇక 2014లో ఎన్నికల ముందు వైసీపీలో చేరిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కూడా శ్రీకాకుళం నుంచి మూడు సార్లు వైసీపీ తరపున పోటీ చేస్తే ఒకసారి గెలిచారు. ఆయనకు కూడా జగన్ రెవిన్యూ మంత్రిగా అవకాశం ఇచ్చారు. అయితే ధర్మాన ప్రసాదరావు రాజకీయంగా చూస్తే కొంత తగ్గినట్లుగా కనిపిస్తూ ఉంటారు. అదే సమయంలో ఆయన తన కుమారుడు రాం మనోహర్ నాయుడుని వారసుడిగా చేయాలని చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మనోహర్ నాయుడు ఎక్కువగా పెదనాన్న జిల్లా వైసీపీ అధ్యక్షుడు ధర్మాన క్రిష్ణదాస్ వెంట తిరుగుతూ కనిపిస్తున్నారు. ప్రసాదరావు జిల్లా కేంద్రం అయిన శ్రీకాకుళం అసెంబ్లీకి ఇంచార్జిగా ఉన్నా ఎక్కువగా అక్కడ జరిగే కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్ష హోదాలో దాసన్న పాల్గొంటూ ఉంటారు. ఇక ప్రసాదరావు రాజకీయ వారసుడు కూడా దాసన్నతో కలసి వైసీపీ కార్యక్రమాలలో పాలు పంచుకుంటున్నారు. తాజాగా నరసన్నపేటలో నిర్వహించిన భోగీ మంటలలో మెడికల్ కాలేజీలని ప్రవేట్ పరం చేసే పీపీపీ జీవోల దహనం కార్యక్రమంలో ప్రసాదరావుకు బదులుగా రాం మనోహర్ నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఇతర అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి వైసీపీ ఇంచార్జిలు పాల్గొన్నారు. ఇక దాసన్న తన తమ్ముడు కుమారిడి రాజకీయ భవిష్యత్తు గురించి కూడా సీరియస్ గానే ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. తన కుమారుడికి నరసన్నపేట టికెట్ ని సాధించే విషయంలో సక్సెస్ అయిన దాసన్న శ్రీకాకుళం అసెంబ్లీకి లేదా ఎంపీకి రాం మనోహర్ నాయుడు పోటీ చేసేందుకు అధినాయకత్వం ద్వారా టికెట్ ని సాధిస్తారు అని అంటున్నారు. జగన్ దగ్గర దాసన్నకు ఉన్న చనువు, సాన్నిహిత్యంతో అది సాధ్యపడుతుందనే అంటున్నారు. ఈ క్రమంలో రాజకీయంగా ఏ విధంగా ముందుకు సాగాలి అన్న దాని మీద జిల్లా అధ్యక్షుడిగానే కాకుండా పెదనాన్నగా కూడా దాసన్న తమ్ముడు కుమారుడికి అవసరమైన తీరులో దిశా నిర్దేశం చేస్తున్నారు అని అంటున్నారు. మొత్తానికి టీడీపీలో బాబాయ్ అబ్బాయ్, వైసీపీలో పెదనాన్న అబ్బాయిల రాజకీయం అయితే ఆకట్టుకుంటోంది అని అంటున్నారు.

## పర్యావరణ హితమైన సంచులనే వాడండి

**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పర్యావరణ హితమైన సంచులనే వాడాలని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు శుక్రవారం ఉదయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ సింగల్ యూజ్డ్ ప్లాస్టిక్ నియంత్రణ పై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ, వినియోగదారులు 120 మైక్రోన్స్ కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ ను వాడితే వారిపై చట్టపరమైన చర్యలు ఖచ్చితంగా తీసుకుంటామని, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వలన పర్యావరణానికి కాకుండా ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుందని, కావున పర్యావరణ పరిరక్షణ మరియు నగర పౌరుల ఆరోగ్యం కొరకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ ను ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. 120 మైక్రోన్ల కంటే తక్కువగా ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కలవకుండా పర్యావరణానికి హాని కల్పించేవని, కావున ప్రజలందరూ సహకరించి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని ఖచ్చితంగా పాటించాలని అన్నారు.


## జిల్లా ప్రగతిని వివరించేలా శకటాల రూపకల్పన - జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జనవరి 26న గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పోలీసు కవాతు మైదానంలో జరిగే జిల్లా స్థాయి వేడుకలకు జిల్లా ప్రగతిని వివరించేలా శకటాల రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి శనివారం ఉదయం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి శకటాల రూపకల్పనపై చర్చించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలు, జిల్లా ప్రగతిని వివరించేలా శకటాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్టిజిఎస్), పేదరిక నిర్మూలన (జీరో పావర్టీ), స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, నీటి నిర్వహణ, నైపుణ్య అభివృద్ధి, కలంకారి, అనుకరణ ఆభరణాలు, పీఎం సూర్య ఘర్, పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, మచిలీపట్నం పోర్టు, ఫిషింగ్ హార్బర్ వంటి ఇతివృత్తాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

**పెనుగంచిప్రోలు, జనవరి 17( వార్త ప్రభ)** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భ ట్టి విక్రమార్క, శుక్రవారం శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ముందుగా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్, మరియు సభ్యులుతో కలసి ఉప ముఖ్య మంత్రి కీ మేళ్ల తాళాలు, మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం తెలిపారు.అలాగే ఆలయ అధికారులు కూడ స్వాగతం పలికి ఆలయ రాజ గోపురం నుండి దేవాలయంలోకి తీసుకువెళ్లి శ్రీ అమ్మవారి దర్శనానంతరం అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు ప్రతిమ తీర్థ ప్రసాదములు అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినములలో కనుమ రోజైన ఈ రోజు ఎంతో మహిమగల శ్రీ అమ్మవారి దర్శనం లభించుట చాలా సంతోషంగా ఉందని చెబుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని వేడుకున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ



చైర్మన్ చుంచు రమేష్,మాజీ చైర్మన్ వాసిరెడ్డి బేనర్జీ, జగ్గయ్యపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రేపాల మోహన రావు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గజ్జి పెద్ద ఆంజనేయులు,ఆలయ ఏఈఓ జంగం శ్రీనివాసరావు,ప్రధాన అర్చకులు మర్రే బోయిన గోపి బాబు, ఆలయ ఇన్స్పెక్టర్ బద్దల కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు..

# విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టండి

**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టమని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె. అర్జున రావు అన్నారు. శనివారం ఉదయం బయాలజీస్ట్, మలేరియా సిబ్బంది తో యాంటీ లార్వా ఆపరేషన్ విస్తృతంగా చేప్పటాలని ఆదేశించారు. సైడ్ డ్రైన్ లలో నీటి నిలువల వల్ల కాలువలో దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశాలు ఉన్నందున వాటిలో డిసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేసి, సైడ్ డ్రైన్ లో నీటి ప్రవాహం లో ఎటువంటి ఆటంకం లేకుండా పరిశుభ్రపరిచి, యాంటీ లార్వా ఆపరేషన్ లో భాగంగా దోమలు ఉత్పత్తి చెందకుండా ఎం.ఎల్ ఆయిల్ స్ప్రే, ఫోగ్గింగ్ చెయ్యాలని అన్నారు. కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్కలను పరిశుభ్రపరచటమే కాకుండా ఎం.ఎల్ ఆయిల్ స్ప్రే చేసి, కలవపైన దోమలు ఉత్పత్తి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మరోవైపు మలేరియా సిబ్బంది బోట్ల సహాయంతో గొర్రెపుడెక్కలను తొలగించి, కాల్వ ప్రవాహంలో ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకొని ప్రజలకు దోమల వల్ల ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అన్నారు.



# రాజకీయాలకు అతీతంగా ఈద్గా, షాదీ ఖానా, బరియల్ గ్రౌండ్ అభివృద్ధి

- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్
- కుమ్మరి పాలెం లో షాదీఖానా, ఈద్గా గ్రౌండ్, బరియల్ గ్రౌండ్ సందర్శన
- ఎంపీ కేశినేని శివనాథ్ ను ఆహ్వానించిన మక్కా మస్జిద్ మరియు మదీనా మస్జిద్ కమిటీ





**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కుమ్మరి పాలెం గుప్తా సెంటర్ లోని షాదీ ఖానా, ఈద్గా ప్రాంగణం, బరియల్ గ్రౌండ్ ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. మక్కా మస్జిద్ మరియు మదీనా మస్జిద్ కమిటీ ఆహ్వానం మేరకు టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా తో కలిసి పరిశీలనకు వచ్చిన ఎంపీ కేశినేని శివనాథ్ కి ఈద్గా కమిటీ సభ్యులు కుమ్మరిపాలెం వద్ద గల ముస్లింల బరియల్ గ్రౌండ్, మస్జిద్-ఎ-మదీనా, ఈద్గా మరియు షాదీ ఖానా సమస్యలను కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు.సుమారు 3.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బరియల్ గ్రౌండ్ చాలా పల్లంగా ఉండటంతో, అక్కడ ఖననం చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిలిచి మరింత సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కావున బరియల్ గ్రౌండ్ అభివృద్ధి కోసం ఎర్రమట్టి పూడిక, సిమెంటు రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే పశ్చిమ నియోజకవర్గంలో ముస్లింల కోసం ఉన్న షాదీ ఖానాల్లో ఈ షాదీఖానా ఒకటని, దీనిని 2000వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్మించారని కమిటీ సభ్యులు గుర్తు చేశారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు దీని అభివృద్ధిపై తగిన దృష్టి సారించలేదని విన్నవించారు. ఈ షాదీ ఖానాను మస్జిద్-ఎ-మదీనా కమిటీ సంరక్షణలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడానికి ఎంపీ కేశినేని శివనాథ్ సహకారం అందించాలని ప్రాంత ముస్లిం ప్రజలు ఆకాంక్ష వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఈద్గా, షాదీ ఖానాల అభివృద్ధి కోసం వక్ఫ్ బోర్డుతో చర్చించి నిధుల సమీకరణ చేస్తామని, అవసరమైన మేరకు ఎంపీ నిధుల నుంచి కూడా కేటాయింపులు చేస్తామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలోని మసీదుల కమిటీలను సమన్వయం చేసుకొని, రాజకీయాలకు అతీతంగా ఈద్గా, షాదీ ఖానా, బరియల్ గ్రౌండ్ అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ తన పర్యటన సందర్భంగా ఇక్కడ గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా పేద ముస్లిం కుటుంబాలు నివసిస్తున్నందున, తప్పకుండా వారి విజ్ఞప్తి మేరకు సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత తనపై అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరుకున్నట్లు ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో తాను పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. సొంత డబ్బులతో గత 25 ఏళ్లుగా ఇక్కడి ముస్లింల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరుగుతున్నాయని, అతి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మక్కా మస్జిద్ మరియు మదీనా మస్జిద్ కమిటీ సభ్యులు సయ్యద్ హుస్సెన్, బాబు, షేక్ బషీర్, యూసుఫ్, పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు తమీమ్ అన్సార్, తెలుగు దేశం పార్టీ నాయకులు కరీముల్లా, సుబానీ, సత్తార్, అజీజ్ లతో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బెజవాడ కనకదుర్గమ్మ దేవస్థానం లో సరికొత్త వ్యూహం





**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మ ఆలయ ఈఓ (ఈ ఓ) వి.కే. శీనా నాయక్ సరికొత్త వ్యూహాలు అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఆయన స్వయంగా పర్యవేక్షిస్తూ అమలు చేస్తున్న సంస్కరణలు భక్తుల ప్రశంసలు అందుకుంటున్నాయి.

**ఈఓ శీనానాయక్ నూతన వ్యూహం –**

**స్కానింగ్ పాయింట్ వద్ద పర్యవేక్షణ:** ఆలయ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న అన్ని క్యూ లైన్లు కలిసే ప్రధాన 'స్కానింగ్ పాయింట్ల వద్ద ఈఓ స్వయంగా కూర్చుని పర్యవేక్షించడం ద్వారా అద్భుత మార్పులు వచ్చాయి. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో క్రమశిక్షణ పెరిగింది.

**ఆదాయం పెరుగుదల:** క్యూ లైన్ల క్రమబద్ధీకరణ మరియు పారదర్శకత కారణంగా ఆలయ ఆదాయం గణనీయంగా పెరిగింది.వేగవంతమైన దర్శనం: భక్తులు గంటల తరబడి వేచి ఉండకుండా, అన్ని క్యూ లైన్లు వేగంగా కదిలేలా చేయడం వల్ల సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం సులభతరమైంది.అనధికార వీఐపీ దర్శనాలకు అడ్డుకట్ట వేశారు ప్రోటోకాల్ లేని, అనధికారిక వీఐపీ దర్శనాలను పూర్తిగా నిలిపివేయడం ద్వారా సామాన్య భక్తులకు ప్రాధాన్యత లభిస్తోంది.సిబ్బందిలో క్రమశిక్షణ: నిరంతరం వైర్లెస్ సెట్తో సిబ్బందిని సమన్వయం చేస్తూ, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పెంచుతూ ఆలయ యంత్రాంగంలో కొత్త ఉత్సాహం నింపారు.ఈఓ సీనానాయక్ అంకితభావం, కఠోర శ్రమ మరియు ప్రత్యక్ష పర్యవేక్షణ కారణంగా ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభతో పాటు పరిపాలనా పరమైన పారదర్శకత వెల్లి విరుస్తోంది. సామాన్య భక్తుల పట్ల ఆయన చూపిస్తున్న చొరవ నిజంగా అభినందనీయం



## రంగుల మండపంలో నిరంతర పర్యవేక్షణ సేవా కార్యక్రమాలలో ఉత్సవ కమిటీ సభ్యులు

**దీక్ష స్వాములకు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న ఉత్సవ కమిటీ సభ్యులు కల్లూరి శ్రీవాణి, పాకాలపాటి అనసూర్య**



**జగ్గయ్యపేట జనవరి 17 (వార్తా ప్రభ)** పట్టణంలోని రంగుల మండపంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి రంగుల మహోత్సవ కార్యక్రమాన్ని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆదేశాలతో, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు సూచనలతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలక్కుండా , అన్ని శాఖలను సమన్వయం చేసేలా ఉత్సవ కమిటీ సభ్యులు కల్లూరి శ్రీవాణి, పాకాలపాటి అనసూర్య శనివారం నాడు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు ప్రతిరోజు అమ్మవారిని దర్శించుకొని కమిటీ సభ్యులకు అవసరమైన సలహాలు సూచనలు తెలియజేస్తున్నారు. రంగుల మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి పోలీస్, రెవిన్యూ శాఖలు నుండి ప్రతిరోజు ఒకరికి డ్యూటీలు కేటాయిస్తున్నారు. మండప పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడానికి భక్తులకు అవసరమైన త్రాగునీరు అందించడానికి మున్సిపల్ శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుంది. దీక్ష స్వాములకు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న ఉత్సవ కమిటీ సభ్యులు కల్లూరి శ్రీవాణి, పాకాలపాటి అనసూర్య రంగుల మండపం వద్ద దాతల సహాయంతో దీక్షా స్వాములు ఏర్పాటు చేసిన అన్నదాన పాల్గొన్న ఉత్సవ కమిటీ సభ్యులు కల్లూరి శ్రీవాణి, పాకాలపాటి అనసూర్య దీక్షా స్వాములకు అన్నప్రసాదం వడ్డించి దీక్షా స్వాములు చేస్తున్న అన్నదానం గురించి గొప్పగా కొనియాడుతూ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలు ఆచంట సునీత, నాయకులు కాకులపాటి కృష్ణమోహన్ , అమ్మవారి సేవకులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయంలో గోపూజ



**పెనుగంచిప్రోలు, జనవరి 17( వార్త ప్రభ)** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం లో శ్రీయుత డిప్యూటీ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి బి మహేశ్వర్ రెడ్డి సూచనల మేరకు సంక్రాంతి పండుగ పురస్కరిం చుకొని కనుమ రోజైన శుక్రవారం గోపూజ కార్యక్రమం ఆచార సాంప్రదాయ బద్ధంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి గోపూజ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ సభ్యులు మరియు ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నాదానం కు 10 వేల ఒక రూపాయి విరాళం



**పెనుగంచిప్రోలు, జనవరి 17( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు విశాఖపట్నం హుడా కాలనీ వస్తువులు దోనేపూడి కృష్ణ ప్రసాద్, సుమతి దంపతులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు పదివేల ఒక్క రూపాయలు విరాళముగా ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ కు అంద చేశారు వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేశారు.

## బిసిసిఐ అబ్జర్వర్ గా కెడిసిఎ సెక్రటరీ ఎమ్.రవీంద్ర చౌదరి నియామకం

**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ నెల 21వ తేదీ నాగపూర్ లో జరిగే ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ మొదటి టి-ట్వంటీ మ్యాచ్ కి అబ్జర్వర్ గా కెడిసిఎ (కృష్ణ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్) సెక్రటరీ ఎమ్.రవీంద్ర చౌదరి నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఎమ్.రవీంద్ర చౌదరి కి అభినందనలు తెలిపింది. గత 40 సంవత్సరాలుగా క్రికెట్ కి అందిస్తున్న సేవలకి ఎమ్.రవీంద్ర చౌదరికి తగిన గుర్తింపు లభించందని క్రికెట్ అభిమానులు, క్రికెట్ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.






# జూనియర్ సింగిల్స్ విజేత నరుమూగయ్

**సీనియర్ సింగిల్స్ విజేత రాగశ్రీ**
**సౌత్ జోన్ అస్మిత ఖేలో ఇండియా సాఫ్ట్ టెన్నిస్ లీగ్**

**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్ లో జరుగుతున్న సౌత్ జోన్ అస్మిత ఖేలో ఇండియా సాఫ్ట్ టెన్నిస్ మహిళల లీగ్ జూనియర్ సింగిల్స్ విభాగంలో రాగశ్రీ (తమిళనాడు), సీనియర్ సింగిల్స్ విభాగంలోనరుమూగయ్ (తమిళనాడు) ఛాంపియన్ లుగా నిలిచారు. జూనియర్ విభాగంలో శ్వేత (తమిళనాడు) ద్వితీయ, సోనికా (కర్ణాటక), సంజూ (తమిళనాడు) తృతీయ స్థానాలను కైవసం చేసుకోగా సీనియర్ విభాగంలో షాలిని (తమిళనాడు) ద్వితీయ, యాజిని (తమిళనాడు), సాధన (తమిళనాడు) తృతీయ స్థానాలను సాధించారు. జూనియర్ విభాగంలో మొదటి సెమీ ఫైనల్స్ లో యాజిని (తమిళనాడు)పై 1-3 తేడాతో ఏ.ఎస్.షాలిని (తమిళనాడు), రెండవ సెమీ ఫైనల్స్ లో సాధన (తమిళనాడు)పై 0-3 తేడాతో నరుమూగయ్ (తమిళనాడు) విజయం సాధించారు. ఫైనల్స్ లో ఏ.ఎస్.షాలిని (తమిళనాడు)పై 1-3 తేడాతో నరుమూగయ్ (తమిళనాడు) గెలుపొందింది. సీనియర్ విభాగంలో మొదటి సెమీ ఫైనల్స్ లో సోనికా (కర్ణాటక)పై 0-3 తేడాతో రాగశ్రీ (తమిళనాడు), రెండవ సెమీ ఫైనల్స్ లో సంజూ (కేరళ)పై 0-3




తేడాతో శ్వేత (తమిళనాడు) గెలుపొందారు. ఫైనల్స్ లో శ్వేత (తమిళనాడు) 0-3 తేడాతో రాగశ్రీ (తమిళనాడు) విజయం సాధించింది.

**నేడు డబల్స్....**ఆదివారం, సోమవారం సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ డబల్స్ విభాగంలో మ్యాచ్ లు జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.నవీన్ కుమార్ పేర్కొన్నారు.



## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో శేఖర్ మాస్టర్



**విజయవాడ పశ్చిమ జనవరి 17 : (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ వారిని తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ దర్శించుకున్నారు , విజయవాడకు చెందిన శేఖర్ మాస్టర్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు శేఖర్ మాస్టర్ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం పలికారు , శేఖర్ మాస్టర్ స్వస్థలం విజయవాడ కావడంతో, ఆయనకు ఈ నగరంపై ప్రత్యేక అనుబంధం ఉంది

## తనపై దుష్ప్రచారం సరైనది కాదు

***విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి***

**విజయవాడ పశ్చిమ జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పై సోషల్ మీడియా వేదికగా జరుపుతోన్న దుష్ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్టును పెట్టారు. ఇటీవల మందడం గ్రామ సభలో గుండె పోటుతో మృతి చెందిన రైతు దొండపాటి రామారావు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు ఆయనతో భేటీ అయ్యారు. రాజధాని ప్రాంతంలో కొద్దిమంది రైతులు తమ సమస్యలను సుజనా దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి రైతులతో మాట్లాడిన అంశాలను వక్రీకరించి సోషల్ మీడియాలో పోష్టులు పెట్టడం పైనా ఆయన ఘాటుగా స్పందించారు. సోషల్ మీడియా ముసుగులో కొందరు రాజకీయ లబ్ధి కోసం అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా విజయవాడ సైబర్ సెల్ లో ఫిర్యాదు చేయనున్నారు.

## రెడ్డిగూడెంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**రెడ్డిగూడెం జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రెడ్డిగూడెం నవ సమాజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య,రెడ్డిగూడెం మండల జనసేనపార్టీ అధ్యక్షులు చాపల మడుగు కాంతారావు,రెడ్డిగూడెం ఎస్సై శ్రీనివాస్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణ **వార్తా ప్రభ, కాకినాడ**

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో యూనియన్ కార్యాలయాన్ని తక్షణమే ఖాళీ చేయించాలి- లంకిశెట్టి డిమాండ్

**మచిలీపట్నం జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ సేవా సంస్థ రోటరీ క్లబ్ 2003 జూన్ 27వ తేదీన లక్షల రూపాయలు కేటాయించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మచిలీపట్నంలో ప్రతిరోజు గర్భిణీ స్త్రీలకు అందుబాటులో ఉండే విధంగా పరిచారుకుల పాకశాల మరియు చిన్నారుల స్నానాలు గదిని ఏర్పాటు చేసిన భవనమును చట్ట వ్యతిరేకంగా దాత ఆశయాలను తుంగలోకి తొక్కి ఆ భవనంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ బిల్డింగ్ గా ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ప్రశ్నించారు. శనివారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ రోగుల కోసం నిర్మించిన బిల్డింగులో యూనియన్ బిల్డింగ్ ఏర్పాటు చేయడం ఆ బిల్డింగులో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కి కేటాయించిన కుర్చీలను ఉపయోగించుకోవడం ఇది అధికార దుర్వినియోగం కాదా అని బాలాజీ ప్రశ్నించారు. ఈ అక్రమ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారి తక్షణ విచారణ జరిపించాలని బాలాజీ కోరారు. యూనియన్ బిల్డింగును ఖాళీ చేయించి దాతలు ఏ ఉద్దేశంతో బిల్డింగ్ నిర్మించారో ఆ ఉద్దేశం నెరవేరే విధంగా చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు. చాలామంది చంటి పిల్లలకు స్నానాలు చేయించడానికి తగిన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని గర్భిణీ స్త్రీలకు ప్రసవించిన తర్వాత వారి కొరకు పత్యంతో కూడిన వంటకాలు చేయడానికి సదుపాయాలు లేక రోగులు




ఇబ్బందులు పడుతున్న విషయం అధికారులకు కనిపించటం లేదా అని బాలాజీ ప్రశ్నించారు. జిల్లా ముఖ్య కేంద్రంలో ప్రధాన ఆస్పత్రిలో అంబులెన్సులు అన్నివేళలా అందుబాటులో ఉంచాలని కూడా బాలాజీ డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో లోపల అంబులెన్సులు అందుబాటులో లేకపోవడం వలన ఆసుపత్రి బయట ప్రైవేటు అంబులెన్సులు ఎక్కువ సంఖ్యలో ఉండి వేలాది రూపాయలు రోగుల నుండి వసూలు చేస్తున్నారని దీనిపై కూడా చర్యలు తీసుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు.

## నేడే నందమూరి తారక రామారావు వర్ధంతి

**31వ వర్ధంతి లో పలు సేవా కార్యక్రమాలు,**
**అన్నదానం నిర్వహణ.**
**పాల్గొననున్న మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేడు జరగనున్న నందమూరి తారక రామారావు 31వ వర్ధంతి కార్యక్రమాలపై పార్టీ నేతలు మీడియా తో మాట్లాడారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, సీనియర్ టీడీపీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, జిల్లా పార్టీ కార్యదర్శి గోపు సత్యనారాయణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఐ. దిలీప్, పార్టీ నాయకులు పిప్పళ్ళ వెంకన్న, తలారి సోమశేఖర్,మండల పార్టీ జనరల్ సెక్రెటరీ కాటం మధుసూదన్ రావు తదితరులు మాట్లాడుతూ జనవరి 18న బస్టాండ్ సెంటర్లో ఉన్న తారక రామారావు విగ్రహానికి మంత్రి కొల్లు రవీంద్ర పూలమాలలతో నివాళులు ఘటిస్తారని, అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన పలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో కూడా మంత్రి పాల్గొనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి , క్లస్టర్ ఇంచార్జి అక్కుమంతి రాజా ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైజ్ ద్వారా మహిళా పారిశ్రామిక వేత్తల ఆలోచనలకు కార్యరూపం..

- రాష్టంలోనే రూరల్ ఇన్క్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రేన్యూర్షిప్ సెంటర్ (రైజ్) ఏర్పాటు అయిన తొలి జిల్లాగా ఎన్టీఆర్ జిల్లాకు గుర్తింపు
- రైజ్ సెంటర్ నిర్వహణకు నీతి అయోగ్ కు 1.67 కోట్ల ప్రతిపాదనలు..
- జిల్లాలో 5 వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలను చేయాలన్నదే లక్ష్యం..
- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ




**విజయవాడ, జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళా పారిశ్రామికవేత్తల ఆలోచనలకు రూరల్ ఇన్క్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రేన్యూర్షిప్ సెంటర్ (రైజ్) ద్వారా కార్యరూపం ఇస్తున్నామని.. జిల్లాలో 5 వేల మంది మహిళాలను పారిశ్రామిక వేత్తలగా తయారుచేసి ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త సంకల్పాన్నీ నేరవేర్చేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త సంకల్పాన్ని నేరవేర్చేందుకు రాష్ట్రంలో తొలిసారిగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నీతి అయోగ్ ద్వారా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి జిల్లా పరిషత్ అపరణంలో ఏర్పాటు చేసిన రూరల్ ఇన్క్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రేన్యూర్షిప్ సెంటర్ (రైజ్) ను శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పరిశీలించి మహిళా పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగాన్ని ప్రగతి పథంలో పయనింపజేసేందుకు పెద్దఎత్తున పెట్టుబడులను, వ్యవస్థాపకతను, ఉపాధిని, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక కుటుంబం ఒకపారిశ్రామిక వేత్త సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో 5 వేల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అడుగులు వేశామని ఇప్పటికే 1000 మందికి పైగా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నేతృత్వంలోని నీతి అయోగ్ రాష్ట్రంలో తొలి సారిగా ఎన్టీఆర్ జిల్లాకు రైజ్ కేంద్రాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ఆగస్టు నెలలో ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి జిల్లా పరిషత్ ఆవరణంలో ఏర్పాటు చేసిన రైజ్ సెంటర్ ద్వారా మహిళాలకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, ఎలీప్, వికాశ, స్కిల్ డెవలప్మెంట్ వంటి సంస్థల ద్వారా పారిశ్రామిక రంగంపై శిక్షణను అందిస్తున్నామన్నారు. మహిళలకు స్కిల్ డెవలప్మెంట్, మార్కెటింగ్, ఫైనాన్స్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్ వినియోగం వంటి అంశాలలో పూర్తి స్థాయిలో శిక్షణ అందిస్తున్నామన్నారు. రైజ్ సెంటర్ నిర్వహణకు రూ. 1.67 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని నీతి ఆయోగ్ కు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. నీతి అయోగ్ సహకారంతో జిల్లాలో పెద్ద ఎత్తున మహిళలను పారిశ్రామికవేత్తలగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందన్నారు. రైజ్ శిక్షణ కేంద్రం నిర్వహణకు మేనేజర్ ను నియమించామని సెంటర్ నందు ఇంటర్నెట్, కంప్యూటర్ల సౌకర్యాలను ఏర్పాటు చేశామని మహిళలకు పారిశ్రామిక రంగంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి వారి ఆలోచనలను ప్రాజెక్టుగా మలచి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ చేయడం, ఆదాయం పెంచుకునే మార్గాలు ఈ కేంద్రం ద్వారా నేర్చుకోవచ్చు అన్నారు. మహిళల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని వివరించారు. గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాలు ఇప్పటికే విజయవంతంగా పారిశ్రామిక యూనిట్లను నిర్వహించుకుని మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారన్నారు. మహిళలకు అందుబాటులో ఉన్న పథకాలు, బ్యాంక్ లింకేజ్ రూణాలను సద్వినియోగం చేసుకోవడం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం అన్లైన్ మార్కెటింగ్ అవకాశాలను వినియోగించుకోవడం వంటి అంశాలలో మహిళలను చైతన్యవంతులను చేసేందుకు (రైజ్) ఉపయోగపడుతుందన్నారు, జిల్లా తలసరి ఆదాయం గణనీయంగా పెంచాలన్న లక్ష్యాన్ని చెరుకునేందుకు ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త సంకల్పం ఎంతో దోహదపడుతుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని.. పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి ఆర్థిక పరిపుష్టి సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కె. చైతన్య, డిఆర్ఐ పిడి ఏవిస్వీ నాంచారరావు, మెప్మా పిడి కృష్ణ ప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి బాలాజీకుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి పి. జ్యోతి, స్కిల్ దవలంమెంట్ అధికారి శ్రీనివాసరావు, స్థానిక తహాశీల్దార్ వై. వెంకటేశ్వరావు, ఎంపిడివో డి. శకుంతల మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## చేజర్లలో వార్తాప్రభ క్యాలెండర్ ఆవిష్కరణ

**క్యాలెండర్ ను ఆవిష్కరించిన టిడిపి అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్, అరవ గోపిరెడ్డి**





**చేజర్ల జనవరి 17 (వార్తాప్రభ)** చేజర్ల మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ మరియు చేజర్ల పెద్ద చెరువు అధ్యక్షులు అరవ గోపిరెడ్డి వార్తాప్రభ 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా చేజర్ల మండల టిడిపి అధ్యక్షులు సిరాజుద్దీన్ మాట్లాడుతూ వార్తాపత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నాయని అలాగే చేజర్ల మండలంలో వార్తాప్రభ పత్రిక వాస్తవాలను వెలుగులోకి తీసుకుని వచ్చి ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.అలాగే ఆయన మాట్లాడుతూ ఫోర్త్ పిల్లర్ గా ఉన్న మీడియా చాలా పటిష్టంగా వాస్తవాలను సేకరించి నిజాలను నిర్భయంగా రాసి ప్రజలకు అండగా ఉండాలని వారు తెలిపారు.సమాజంలో మీడియా పాత్ర చాలా కీలకమని ఆయన ఈ సందర్భంగా పత్రికా వ్యవస్థను అభినందించారు.అరవ గోపిరెడ్డి మాట్లాడుతూ వార్తాప్రభ ఎల్లప్పుడూ ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో చేజర్ల మండలంలో చాలా ప్రత్యేక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంపాటి ప్రసాద్ రావి కృష్ణారెడ్డి వరికూటి ప్రేమ్ చంద్ కామంచి హజరత్ పాల్గొన్నారు.

## కుక్క కాటుకు గురైన వారిని పరామర్శించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

***ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వీధి కుక్కల నియంత్రణ దిశగా తగు చర్యలు తీసుకుంటాం-ఎమ్మెల్య శ్రీరాం తాతయ్య***



**జగ్గయ్యపేట జనవరి 17((వార్తప్రభ)**మండలం, ధర్మవరప్పాడు (డీపీ) తండాకు చెందిన భూక్య శ్రీను, కొర్ర నందకిషోర్, గుగులోతు నలిని, గుగులోతు మంగమ్మ, భూక్య సైదమ్మ, ధీరావత్ రమాదేవి, భూక్య దేవి తదితరులు గ్రామంలోని వీధి కుక్కల దాడిలో గాయపడి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కుక్క కాటుకు గురైన బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్తో మాట్లాడిన ఎమ్మెల్యే , బాధితులందరికీ ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వీధి కుక్కల నియంత్రణ దిశగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా వివిధ కారణాల చేత హాస్పిటల్లో చేరి చికిత్స పొందుతున్నటువంటి వారిని పరామర్శించారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల యాదవ్ జయంతి






**తిరుపతి, జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక లీల మహల్ సర్కిల్ లో ఉన్న శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అఖిల భారత యాదవ మహా సంఘం సభ్యులు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బుస గాని లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ గొప్ప చరిత్ర కలిగిన శ్రీకృష్ణ దేవరాయలు యాదవ వంశానికి చెందిన వాడని అనేక శాస్త్రాలు,పురాణాల లో మనం చూస్తూనే ఉన్నామన్నారు. ఇకనైనా మనం మన నాయకులని స్మరించుకుంటూ జయంతి వర్ధంతి కార్యక్రమాలలో యాదవులు విరివిగా పాల్గొని ఘనంగా నివాళులర్పించాలని తెలియజేశారు. లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 48 వ డివిజన్ కార్పొరేటర్ అన్న అనిత యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాటి వెంకట ముని యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలముంతల సుబ్బు యాదవ్,రాష్ట్ర కార్యదర్శి గాలం వెంకటేష్ యాదవ్,జిల్లా అధ్యక్షులు వాసుదేవ యాదవ్, కార్యదర్శి వేమూరు గోపాల్ యాదవ్, అరుణ్ యాదవ్,చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఆవుల గోపి యాదవ్,చంద్రగిరి నియోజకవర్గ యువత అధ్యక్షులు చిత్తూరు వెంకటేష్ యాదవ్ లు పాల్గొనట్లు ప్రచార కార్యదర్శి చాట మునిరాజ యాదవ్ తెలిపారు.

# మానవ తప్పిదాలే ప్రమాదాలకు మూలం!!

**● రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ● పాఠశాలలు, కళాశాలల్లో వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు ● హోరెత్తిన "అరైవ్ అలైవ నినాదం ● చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం ● సురక్షిత ప్రయాణానికి విద్యార్థులే వారధులు**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 17 (వార్తాప్రభ ప్రతినిధి)**రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ అలైవ కార్యక్రమం రామగుండం కమిషనరేట్ పరిధిలో ఉత్సాహంగా కొనసాగుతోంది. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని విద్యాసంస్థల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై శనివారం విస్తృత అవగాహన కల్పించారు. కేవలం ఉపన్యాసాలకే పరిమితం కాకుండా, విద్యార్థులను భాగస్వాములను చేస్తూ నిర్వహించిన పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. వ్యాసరచన పోటీలు రోడ్డు భద్రత–సామాజిక బాధ్యత అనే అంశంపై విద్యార్థులు తమ అభిప్రాయాలను అక్షరబద్ధం చేశారు. ముగ్గుల అలాగే పెయింటింగ్ పోటీలు ట్రాఫిక్ సిగ్నల్స్, హెల్మెట్ ప్రాధాన్యతను చాటిచెప్పేలా విద్యార్థులు వేసిన చిత్రాలు ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ......దేశంలో జరుగుతున్న అత్యధిక ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "చిన్న వయసు నుంచే నిబంధనలపై అవగాహన పెంచుకుంటే క్రమశిక్షణ కలిగిన పౌరులుగా ఎదుగుతారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి చిన్న జాగ్రత్తలు ప్రాణాలను కాపాడతాయి" అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు వివరించి, వారిని కూడా నిబంధనలు పాటించేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

# డోకిపర్రు మహాక్షేత్రంలో ముగిసిన సుందరకాండ పారాయణం...

**ఉ పారాయణం చేసిన ఎం ఎస్ రామారావు మనుమడు సుందరదాస్**



**గుడ్లవల్లేరు:జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో గత వారం రోజులులుగా సుందరకాండను తెలుగులో అనువదించిన ఎం ఎస్ రామారావు పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్ నిర్వాహకులు, ఆయన మనుమడు ఎం ఎస్ సుందర దాస్ సుందరకాండ పారాయణం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి విశేషమైన స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో భక్తులు భాగస్వాములు అయ్యారు. సుందరకాండ పారాయణ అనంతరం సీతారాముల కల్యాణం నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ధర్మకర్తల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ సుందరకాండ పారాయణం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఆలయ ధర్మకర్తలు సుందరకాండ పారాయణం చేసిన ఎం ఎస్ సుందర దాస్ ను ఈ సందర్భంగా సత్కరించారు.


# జగ్గయ్యపేటలో జనవరి 25న గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి శాంతి కళ్యాణం



**జగ్గయ్యపేట జనవరి 17 (వార్తా ప్రభ)** పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో జనవరి 25 ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి శాంతి కళ్యాణం ఆర్టీసీ కాలనీ పుట్ట వద్ద జరుగునని నిర్వాహకులు గడ్డం రేణుక రాంబాబు యాదవ్ దంపతులు తెలియజేశారు. ఆర్టీసీ కాలనీవాసులు, పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో ఉండాలని శాంతి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనవరి 25 ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు అమ్మవారి ప్రచార రథం మేవతాళాలతో ఆర్టీసీ కాలనీ సత్యమ్మ తల్లి కోలాట బృందం కోలాటంతో ఊరేగింపుగా ఆర్టీసీ కాలనీ సత్యమ్మ తల్లి దేవస్థానం వద్ద నుండి కళ్యాణ వేదిక వద్దకు చేరుకుంటుందని. అనంతరం దేవస్థాన ప్రధాన అర్చకులు మర్రిబోయిన గోపి బాబు, మర్రిబోయిన సూరిబాబు, మర్రిబోయిన ప్రసాద్ ఆధ్వర్యంలో దేవస్థానం అర్చకుల వేద మంత్రోచ్చారణ మధ్య అంగరంగ వైభవంగా అమ్మవారి శాంతి కళ్యాణం జరుగుతుందని. మరియు 6 గంటలలో 100 పాటలు పాడి గిన్నిస్ బుక్ రికార్డు, మూడు జాతీయస్థాయి అవార్డులు పొందిన సింగర్ పేరం నవీన్ వారి అవధూతేంద్ర కళాబృందం వారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం జరుగుతుందని. అనంతరం దీక్ష స్వాములకు బిక్ష , భక్తులకు ప్రసాద వితరణ జరుగుతుందని. కావున దీక్ష స్వాములు, అమ్మవారి భక్తులు, హైందవ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కాలనీవాసులు గడ్డం రేణుక రాంబాబు తెలియజేశారు.

# మరణానంతరం కూడా జీవిస్తున్న మానవతా మూర్తి సూర్య నాగమణి

***ఆమె జీవితానికి సార్థకత చేకూరింది సంస్మరణ సభలో***



**హనుమాన్ జంక్షన్, జనవరి 17(వార్తాప్రభ)**నిష్కల్మషమైన ప్రేమకు నిలువెత్తు నిదర్శనం సూర్య నాగమణి అని పలువురు ప్రముఖులు కొనియాడారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు సతీమణి సూర్య నాగమణి ఇటీవల కన్ను మూశారు.ఆమె సంస్మరణ సభశనివారం ఉదయం హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లోనిఅప్పనవీడు జరిగింది. రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు,మిత్రులు, అభిమానులు,మాస్టారి శిష్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కోటేశ్వరరావు మాస్టారు రాష్ట్రంలోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు.ఆమె పార్థివ దేహాన్ని వైద్య కళాశాలకు అందించి పార్యాంశంగా నిలిచారని అలాగే ఇద్దరి అందుల జీవితాల్లో వెలుగులు ని0పటానికి ఆమె నేత్రాలను ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పటల్ కు అందించారని అన్నారు. **మానవతా మూర్తి** మారుబోయిన సూర్య నాగమణి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కోటేశ్వరరావు మాస్టారు కుటుంబం మరణానంతరం దేహాన్ని డొనేట్ చేసి సమాజానికి చక్కటి సందేశం అందించారని పలువురు పేర్కొన్నారు. కోటేశ్వరరావు మాస్టారు తో పరిచయం నా జీవితాన్నే మార్చేసిందని ఒకరు, ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి ఇంకొకరు, బాధల్లో కూడా పైకి కనిపించకుండా ఎదుటివారికి ప్రేమను పంచే వ్యక్తి అని ఇంకొకరు, మంచితనం మూర్తీభవించిన ఆయన గురించి చెప్పాలంటే రోజులు చాలవని ఇంకొకరు,భార్యను ప్రాణంగా చూసుకొని సమాజానికి గణనీయమైన సేవలందిస్తూ స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి మారుబోయిన కోటేశ్వరరావు మాస్టారు అని ప్రస్తుతించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి తన సంతాప సందేశంలో కోటేశ్వరరావు మాస్టారు ఆదర్శప్రాయుడని అన్నారు. కోటేశ్వరరావు మాస్టారు మాట్లాడుతూ తాను సేవా కార్యక్రమాల్లో ఉండటం వల్ల నేను ఆరోగ్యంగా ఉన్నానని అన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గన్నవరం నియోజకవర్గశీ ఉంగుటూరు మండలం తరిగొప్పల గ్రామానికి చెందిన ఎం బి బి ఎస్ 2 వ సంవత్సరం చదువుతున్న బొకినాల గీతిక కు 50,000 వేల రూపాయలు కుమార్తెలు లావణ్య, సౌజన్య చేతుల మీదుగా అందించారు.ఈ సభకు మానవత డైరెక్టర్ గంటా సత్యన్నారాయణ అధ్యక్షత వహించారు.స్థానిక ప్రముఖులు అభిమానుల పాల్గొని తమ తమ సంతాప సందేశాలలో సూర్య నాగమణి జీవితం ఒక సందేశాత్మకం అని అన్నారు.

# గండిమైసమ్మ చౌరస్తాలో రోడ్డు భద్రతా వారోత్సవాలు: ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మరియు డీసీపీ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**బ్లాక్ స్పాట్స్ మరియు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి**




**దుండిగల్, జనవరి 17, (వార్తాప్రభ)** :జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు 2026లో భాగంగా శనివారం గండిమైసమ్మ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధారణ ప్రజలు, ఆటో డ్రైవర్లు మరియు పాదచారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది.

**ప్రమాదాల నివారణే లక్ష్యం** ముఖ్యంగా రోడ్లపై ఉండే బ్లాక్ స్పాట్స్ (ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు) వద్ద ప్రమాదాలు ఎలా జరుగుతాయి? వాటిని ఎలా నివారించవచ్చు? అనే విషయాలపై అధికారులు విపులంగా వివరించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించడం ద్వారా ప్రాణాపాయం నుండి ఎలా తప్పించుకోవచ్చో తెలియజేశారు.

**హాజరైన ముఖ్య అధికారులు** ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొని ప్రసంగించారు వారిలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ వెంకటేష్ నాయక్, ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్, ట్రాఫిక్ ఏసిపి వెంకటరెడ్డి, లా అండ్ ఆర్డర్ డి ఐ డి 1 బాల్ రెడ్డి మరియు సిబ్బంది, ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ త్రివేణి ఉన్నారు. ఈ అవగాహన సదస్సుకు దాదాపు 20 నుండి 140 మంది ఆటో డ్రైవర్లు మరియు స్థానిక ప్రజలు హాజరయ్యారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

# ముగిసిన బాస్కెట్ బాల్ టోర్నమెంట్.




**నూజివీడు, జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎంతో ప్రతిష్టత్మాకంగా ఆక్రో బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూజివీడులో 11వ తేదీ నుంచి 14 వ తేదీ వరకూ నిర్వహించిన 49 వ కళాప్రపూర్ణ శ్రీ రాజా వెంకటాద్రి అప్పారావు బహద్దూర్ మెమోరియల్ బాస్కెట్ బాల్ పోటీల ఫైనల్స్ మరియు ముగింపు వేడుకలు 14 వ తేదీ రాత్రి డి ఎ ఆర్ కళాశాల లో ఘనంగా జరిగాయి. కే యల్ యూనివర్సిటీ మరియు ఏలూరు జట్ల మధ్య జరిగిన మహిళల విభాగం ఫైనల్ పోటీలలో కేయల్ యూనివర్సిటీ జట్టు 61 – 48 పాయింట్ల అధిక్యంతో విజేతగా నిలిచింది. ఎస్.ఆర్.ఎం చెన్నై మరియు సదరన్ కమాండ్ పూణే జట్ల మధ్య జరిగిన పురుషుల విభాగం ఫైనల్ పోటీలలో ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ చెన్నై జట్టు 49 – 35 పాయింట్ల అధిక్యంతో విజేతగా నిలిచింది. ఈ పోటీల ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా నూజివీడు మాజీ శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు , విశిష్ట అతిథిగా నూజివీడు సీడ్స్ లిమిటెడ్ డైరెక్టర్స్ మండవ ఆశాప్రియ , మండవ వెంకట్రామ్ చౌదరి , ప్రత్యేక అతిథిగా కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ బొల్లినేని కృష్ణయ్య , కృష్ణా జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు జి ఎస్ సి బోస్, టోర్నమెంట్ నిర్వహణ కమిటీ కన్వీనర్ ఎండి అంజాద్ అలీ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఇదే కార్యక్రమంలో 2027 లో జరిగే 50 వ గోల్డెన్ జూబ్లీ టోర్నమెంట్ కర్టెన్ రైజర్ కార్యక్రమం కూడా నిర్వహించారు. 2026 – 27 గోల్డెన్ జూబిలీ ఉత్సవాల సందర్భంగా సంవత్సరమంతా వివిధ విభాగాల్లో కోచింగ్ మరియు పోటీలు నిర్వహిస్తామని 2027 జనవరిలో ఆలిండియా స్థాయిలో గోల్డెన్ జూబిలీ టోర్నమెంట్ నూజివీడు చరిత్రను ప్రతిబింబించేలా నిర్వహిస్తామని ఆక్రో బాస్కెట్ బాల్ అసోసియేషన్ కమిటీ వారు తెలియజేశారు.

# ఆంక్షల గీత దాటి కత్తి కట్టిన సంక్రాంతి పందెం కోడి

**విచ్చలవిడిగా జూదాలు**



**అవనిగడ్డ: జనవరి 17(వార్తాప్రభ ప్రతినిధి)** అధికారుల ఆంక్షల గీత దాటి సంక్రాంతి పందెం కోడి కత్తికట్టింది.సంక్రాంతి పండుగ సాంప్రదాయం పేరుతో కొందరు స్వార్థంతో తమ పలుకుబడి,పరపతి ఉపయోగించి భారీ సెట్టింగులతో బరులు ఏర్పాటు చేసి అక్కడ సకల సౌకర్యాలు అందుబాటులో ఉంచడంతో బరులు కిక్కిరిసి నిర్వాకులకు కాసుల వర్షం కురిపించాయి. పందెం రాయుళ్ల ప్రోద్బలంతో వేలాది కోళ్ళు కత్తికట్టి పోరుబాట పట్టాయి.ఓ వైపు రక్తం ధారగా కారుతన్నా వెనకడుగు వేయక ప్రత్యర్థి తో పోరాడుతూ తామ బాధను దాచుకుని చూపరులకు ఆశ్చర్యాన్ని ఆనందాన్ని కలిగించాయి.పందేలతో పాటు పేకాట,గుండాట తదితర దూలాలు జనాన్ని నిలువుదోపిడీ చేశాయి.ఈ సందర్భంగా కొన్ని చోట్ల ఘర్షణలు, తోపులాటలు,,వాగ్వివాదాలు చోటు చేసుకున్నాయి.ఘంటసాల మండలం లంకపల్లి బరిలో ఓ దశలో కోపావేశాలతో బాహాబాహీకి తలపడిన కొందరిని అదుపు చేయడం పోలీసులకూ కష్టసాధ్యమైనది.మొత్తం మీద జాతరను తలపించిన సంక్రాంతి జూదాలు కొందరికి మోదాన్ని మరికొందరికి ఖేదాన్ని మిగిల్చాయి.

# ఉచిత పశు వైద్య శిబిరాలు....

**నూజివీడు, జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పట్టణం లోని ప్రాంతీయ పశువైద్యశాల నూజివీడు పరిధిలో గల చాట్రాయి, నూజివీడు మరియు అగిరిపల్లి మండలాలలో ఈనెల 19 నుండి 31 తారీకు వరకు ప్రతి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడును. పశు పోషకులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాల్సిందిగా సహాయ సంచాలకులు ప్రాంతీయ పశు వైద్య శాల డాక్టర్ కే.నరసింహారావు ప్రకటన ద్వారా తెలిపారు.ఈ పశు వైద్య శిబిరాల యందు గొర్రెలు మేకలు మరియు దూడలకి నట్టల నివారణ మందులు, ఎదకురాని చూడు నిలవని పశువులకి పరీక్షలు, గేదెలు ఆవులకి చూడి పరీక్షలు, పశు వైద్య చికిత్సలు, గొర్రెల మేకలకి ఉచితంగా బొబ్బ వ్యాధి నిరోధక టీకాలు, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు ,పశువులకు శాస్త్రీయ యాజమాన్యాలపై అవగాహన, గేదెలు మరియు ఆవులకి 85% ప్రభుత్వ రాయితీపై ఇన్సూరెన్స్ కార్యక్రమం అమలు మరియు పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడును. కావున నియోజకవర్గంలోనీ నూజివీడు చాట్రాయి మరియు అగ్రిపల్లి మండలాలు లోని పసుపోషకులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.



కడప జిల్లాలో ఉన్న చంద్ర వంశ క్షత్రియ యాదవ రాజు శ్రీకృష్ణదేవరాయలు విగ్రహంనకు అఖిల భారత యాదవ మహా సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాదేవి గంగయ్య యాదవ్ మరియు అఖిల భారత యాదవ మహాసంఘం మరియు యాదవ సంఘము పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి వేడుకలు, పాల్గొన్న మహా సంఘం నాయకులు **వార్తా ప్రభ,కడప**

## ఘనంగా కవిరాజు జయంతి...



**గుడ్లవల్లేరు:జనవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** త్రిపురనేని రామస్వామి చౌదరి (కవిరాజు) స్వగ్రామం అంగ లూరులో ఆయన జయంతి వేడుకలను ఆ గ్రామ ఉప సర్పంచి త్రిపురనేని సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కవిరాజు విగ్రహానికి గ్రామ సర్పంచి మేడేపల్లి రవికుమార్ పూల మాలలు వేసి నివాళు లర్పించారు. స్థానికులకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.





టి.టి.డి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఆకాశవాణి గాయకులు,వ్యాఖ్యాత అయిన కరక రాజుబాబు బృందంచే పిఠాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో జరిగిన "శ్రీ అన్నమయ్య సంకీర్తనావళి కార్యక్రమ దృశ్యం.కీ బోర్డు ప్రభల్,తబలా ఏడుకొండలు వాయిద్యసహకారాన్ని అందించారు.ఆద్యాత్మిక చింతనతో ,భక్తి పారవశ్యం చెందిన భక్తులు,దేవస్థాన సిబ్బంది ఈ బృందాన్ని అభినందించిన చిత్రం **వార్తా ప్రభ, కాకినాడ**

# ఘనంగా మగ్గంపై పట్టు వస్త్రాల నెయింపు కార్యక్రమం.

**బాసర పద్మశాలి అన్నసత్రం సత్రం చైర్మన్ రాపోల్ సుధాకర్ నేత.**





**ఎల్బీనగర్/వార్తప్రభ(జనవరి 17)**:వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరి ంచుకొని అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలీయ నిత్య అన్న సత్రం ఉ బాసర ఆధ్వర్యంలో శ్రీ జ్ఞాన సరస్వతి, మహాకాళి, మహా లక్ష్మి అమ్మవార్లకు సమర్పించేందుకు పట్టు వస్త్రాల నేయింపు కార్యక్రమాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా పోచంపల్లి నేత కళాకారులు మగ్గంపై అమ్మవారి పట్టు వస్త్రాలను నేస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని బాసర గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, బాసర జ్ఞాన సరస్వతి ఆలయ ఈఓ అంజనా దేవి, బాసర పద్మశాలి సత్రం అధ్యక్షులు రాపోలు సుధాకర్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ రావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యవర్గ అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శి శ్యామ్, కొక్కుల గంగాధర్, భోగ వెంకటనారాయణ, ఎస్.ఎస్. జయరాజ్, సికింద్రాబాద్ గణపతి దేవాలయం మాజీ చైర్మన్‌తో పాటు సత్రం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వసంత పంచమి నాడు అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణతో పాటు, పద్మశాలి సంప్రదాయాలకు ప్రతీకగా ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# శిల్పారామం లో ఆలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,జనవరి 17 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం వరంగల్ నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య గురువులు తాదూరి రేణుక శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది.శ్రీకృష్ణ సత్య కూచిపూడి నృత్య రూపకం ఎంతగానో అలరించింది.వెన్నెల హాస్య, సుదీప్తి,విలిసిని,లాస్య, సాయికృతిక, స్వాతి,కృతిక రాజ్, సంధ్య రాణి,ఆకాంక్ష,స్వజిత,సమన్వి, వాసవి, నైవేద్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



# మందా సాల్మన్ హత్యను ఖండిస్తూ.. వైసీపీ కృష్ణాజిల్లా ఎస్సీ సెల్.. నిరసన ప్రదర్శన



**గుడివాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** పల్నాడు జిల్లా పిన్నెల్లి గ్రామంలో దళిత యువకుడు మందా సాల్మన్ అత్యంత పాశవికంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నాగవరప్పాడు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్ట జాన్ విక్టర్, నందివాడ ఎంపిపి పెయ్యల ఆదాం లు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని, కుటుంబ సభ్యులను చూడడానికి వచ్చిన సాల్మన్ ను హత్య చేయడం దారుణమన్నారు కులమతాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించిన జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రజలందరూ సుభిక్షంగా జీవించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు రాష్ట్రంలో వైఎస్సార్సీపీ కార్యకర్తల మీద, నాయకుల మీద దాడులు పరిపాటిగా మారాయని రక్షణ కల్పించాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారే జోసఫ్, గంటా శ్రీనివాసరావు, కందుల నాగరాజు, గుదే రవి, జోషి, కలపాల కిరణ్, రావూరి రాజు, మెండా కరుణ్, రావూరి చిన్న, పాగోలు రాఘవులు, నిమ్మగడ్డ నాగ అంజయ్య, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# బి సి ల అభివృద్ధికి మంత్రి సవితమ్మ కృషి ప్రశంసనీయం

## – జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి

**హనుమాన్ జంక్షన్,జనవరి 17 (వార్తాప్రభ) :** వెనుకబడిన తరగతుల పక్షపాతి మంత్రి సవితమ్మ అని కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి అన్నారు. గురువారం ఉదయం రాష్ట్ర బి సి సంక్షేమ,చేనేత శాఖా మంత్రి ఎస్ .సవితమ్మ జన్మదిన వేడుకలు హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి హ్యాండి క్యాప్ డ్ వెల్ఫేర్ సొసైటీ లో వీరంకి గురుమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం సవితమ్మ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ బాలల మధ్య సవితమ్మ జన్మదినోత్సవ కేక్ ను కట్ చేసి పిల్లలకు పెట్టారు. జన్మదినోత్సవం సందర్భంగా ఆశాజ్యోతి లో పిల్లలకు బట్టలు,దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు,శాలివాహన కార్పోరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్,హర్ష కోచింగ్ సెంటర్ అధినేత బడుగు సత్యన్నారాయణ, ఆశాజ్యోతి సెక్రెటరీ




మరీదు మాధవీ లత, వ్యవస్థాపకులు మరీదు వెంకట స్వామి, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు వడ్డి వాసవీ దేవి,దుర్గారావు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత అన్నదానం కోసం పలువురి విరాళాలు



**గుడివాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద జగన్నాథపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం తలనీలాలు సమర్పించే భక్తులకు మరియు దూరప్రాంత భక్తులకు నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమమునకు శాశ్వత అన్నదాన విరాళముగా త్రిపురనేని పద్మావతి, వెంకటేశ్వర వరప్రసాద్ రూ. 10,116/- లు మరియు బొప్పన సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం కుమారుడు స్వతంత్ర కుమార్ -స్వాతి దంపతులు రూ. 11,111/- లు మరియు ద్రోణవల్లి మల్లికార్జున రావు, ద్రోణవల్లి శ్రీకాంత్ -తులసీ దంపతులు రూ.11,111/- వెరశి రూ. 32,338/- (ముప్పై రెండు వేల మూడు వందల ముప్పై ఎనిమిది రూపాయల) నగదు సొమ్మును ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల వేణుగోపాలరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ (చిట్టి బాబు)ల చేతుల మీదుగా ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షంలో అందజేసారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ లు మాట్లాడుతూ దానాలలో గొప్పది అన్నదానం అని, శ్రీ స్వామి వారి దేవస్థానంలో ప్రతి శనివారం తలనీలాలు సమర్పించిన భక్తులకు మరియు దూరప్రాంత భక్తులకు ప్రథమ పాత్ర వహిస్తూ సదరు అన్నదాన కార్యక్రమము అత్యంత వైభవోపేతముగా భక్తుల సహాయ సహకారములతో నిర్వహించడం జరుగుచున్నది అని అందులకు సహకరిస్తున్న ప్రతి ఒక్క భక్తునికి పేరుపేరున ధన్యవాదములు తెలియజేసారు. సదరు నగదు సొమ్మును దేవస్థాన పేరును గల బ్యాంకు నందు ఎఫ్‌డిఆర్ గా జమ చేసి ప్రతి సంవత్సరం అందుపై వచ్చు వడ్డీ ద్వారా అన్నదాన కార్యక్రమము నిర్వహించబడుచున్నదని పేర్కొన్నారు.

# పెడన శ్రీ వాసవీ క్షేత్రంలో ధనుర్మాస మహోత్సవాలు విజయవంతం - డా. కొల్లూరి



**పెడన,జనవరి 17 (వార్తాప్రభ) :** పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము లోని శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయం నందు కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) మాట్లాడుతూ పెడన మండల ఆర్యవైశ్య సంఘం పెడన పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము లోని శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయం నందు పెడన మండల ఆర్యవైశ్య సంఘం పెడన పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో శ్రీ వాసవి క్షేత్రము లోని శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయం నిర్మాణం జరిగి 53 సంవత్సరాల చరిత్రలో ఎన్నడు లేని విధంగా 2025 డిసెంబర్ నెలలో ప్రారంభమై 2026 జనవరి భోగి పండుగ వరకు ప్రతి రోజు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నిత్యం అభిషేకములు ప్రత్యేక పూజలు రెండు రకముల ప్రసాదములు నివేదన శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు మామిడి సావిత్రి వారి కార్యవర్గ సభ్యులు అధ్యక్షురాలు కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ వారి కార్యవర్గ సభ్యులు ప్రతిరోజు ఉదయం తిరుప్పావై విష్ణు సహస్రనామం గోవింద నామాలు అత్యంత భక్తి శ్రద్ధలతో చదవడంతో పాటు సహస్ర దీపాల అలంకరణ సంధ్య గొబ్బెములు భోగి పళ్ళు ధనుర్మాసం నెల రోజులు పూజలు రాయించిన భక్తులకు ప్రప్రదముగా 6 రకముల ప్రసాదములు వితరణ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ముత్యాల హారతులు కూడారై సేవ 108 స్టీల్ బౌల్స్ తో శ్రీ స్వామి వారికి మహా ప్రసాదం నివేదన శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతిదేవి గోదాదేవిల వేషధార ముగ్గుల పోటీలు బొమ్మల కొలువు గోదాదేవ కళ్యాణం తదితర కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ధనుర్మాస మహోత్సవములు మహోన్నత విజయానికి కీలక పాత్ర పోషించిన కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ కి వారి కార్యవర్గ సభ్యులకు శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు మామిడి సావిత్రి గారికి వారి కార్యవర్గ సభ్యులకు మరియు పెడన మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య య-ువజన సంఘం ప్రతినిధులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలియజేస్తూ డా. చిన్నా కొల్లూరి.

# విస్సన్నపేట పద్మశాలి సేవా సంఘం కుల దేవతల చిత్రపటాలు ఆవిష్కరణ



**విస్సన్నపేట,జనవరి 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ బద్రావతి సమేత భావన ఋషి స్వామివార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కుల దేవుళ్ళ చిత్రపటాలను పద్మశాలియ సేవా సంఘం ఆవిష్కరించింది. పద్మశాలియా కుల బాంధవుల ప్రతి ఇంట పూజా మందిరంలో నిత్యం పూజించుకునే చిత్రపటాలను అందిస్తున్నట్లు సంఘ అధ్యక్షులు గుడ్డల రాంబాబు తెలియజేశారు. తొలి చిత్రపటాన్ని పెండెం రామకృష్ణ మాస్టారుకు అందజేశారు. అనంతరం సామాజిక వర్గ కుటుంబాలకు గడపగడపకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అసోసియేట్ ప్రెసిడెంట్ పి ఎస్ వి సత్యనారాయణ, సెక్రటరీ వెంగళ శ్రీనివాసరావు జాయింట్ సెక్రెటరీ గుడ్డల చెన్నారావు జాయింట్ సెక్రెటరీ వెంగళ వెంకటరామయ్య గౌరవాధ్యక్షులు చెరుకు వెంకటేశ్వరరావు కార్యవర్గ సభ్యులు గుడ్డల వెంకట నాగేశ్వరరావు వెంగళ దుర్గా ప్రసాద్, పెండెం భావనారాయణ చెరుకు వెంకటరామయ్య చెరుకు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీ కుండీలో మట్టిని దమ్ము చేస్తున్న ట్రాక్టర్ తిరగబడి యువకుడు మృతి

## వి బి టి ఇటుకల బట్టిలో చోటుచేసుకున్న ఘటన





**మైలవరం,జనవరి 17 (వార్తాప్రభ) :** ఇటుక బట్టీ కుండీలో మట్టిని దమ్ము చేస్తున్న ట్రాక్టర్ తిరగబడి యువకుడు మృతి చెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం వెల్వడం గ్రామానికి చెందిన ఎలమల గంగరాజు కుమారుడు ఎలమల వెంకట్రావు (21) పీట్ల చిన గంగరాజు ఇటుకల బట్టి(విబిటి ఇటుకల బట్టీ)లో కూలి పనికి వెళ్ళాడు. ఇటుక బట్టీలోని కుండీలో మట్టిని వెంకట్రావు ట్రాక్టర్ తో మట్టిని తొక్కిస్తున్న







(దమ్ము చేస్తున్న)క్రమంలో ట్రాక్టర్ ఒక్కసారిగా తిరగబడింది. దీంతో ట్రాక్టర్ పై ఉన్న యువకుడు వెంకట్రావు ట్రాక్టర్ కిందపడి మట్టిలో కూరుకుపోయి మృతి చెందాడు. కుమారుడు కళ్ళముందే చనిపోవడంతో వెంకట్రావు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడు వెంకట్రావు తండ్రి గంగరాజు ఫిర్యాదు మేరకు ఎస్సై సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 20న సీజ్ చేసిన మోటార్ బైక్‌ల వేలం

**గుడివాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ నెంబర్ 33/2025 కేసుకు సంబంధించిన స్వాధీనం చేయబడిన మోటార్ సైకిళ్లు / బైకులను ప్రభుత్వ ఆదేశాల మేరకు తేది : 20.01.2026 (సోమవారం) రోజున గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో బహిరంగ వేలం పాట ద్వారా విక్రయించబడునని గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కె. శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదరు బహిరంగ వేలంపాటను గుడివాడ తహసిల్దార్ కిరణ్ కుమార్ , మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ల పర్యవేక్షణలో నిర్వహించబడును. కావున పై వేలంపాటలో పాల్గొనదల చిన ఆసక్తి గల వ్యక్తులు తమ పేర్లను ముందుగా గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ శ్రీనివాస్ కి తెలియజేయవలసిందిగా సదరు ప్రకటనలో కోరడమైనది.

# అన్నదానం.. మహా దానం

## –రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి



**గుడివాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** అన్ని దానాలలోకెల్ల అన్నదానం మహాదానమని ఆం.ప్ర. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద గల శ్రీ కోదండ రామాలయంలో 81వ వార్షిక ధనుర్మాత్సవాలు వైభవోపేతంగా ముగియడంతో శాంతి నిమిత్తం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని రావి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 81 ఏళ్ళుగా దేవస్థానంలో ఎంతో వైభవంగా జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల ముగింపు అన్న సమారాధనలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. శ్రీ కోదండ రామస్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా రావి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు డొక్కు రాంబాబు, టీడీపీ నేతలు గుత్తా శివరామకృష్ణ (చంటి), చేకూరు జగన్మోహన్రావు, లింగం చిట్టిబాబు, సయ్యద్ గఫార్, కమిటీ సభ్యులు దారపురెడ్డి వెంకన్న, మెరుగుమాల రామకృష్ణ, రాయపురెడ్డి రాజేంద్రప్రసాద్, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత వైద్యం పొందుతున్న టిడిపి సీనియర్ లీడర్



**విస్సన్నపేట,జనవరి 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాల కార్యక్రమాలను నిర్వహించేందుకు నెలరోజులుగా కృషిచేసిన ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను) సొమ్మచిల్లి పడిపోవడంతో ఉన్నత వైద్యం కొరకు జిల్లా కేంద్రానికి తరలించినట్లుగా విశ్వసనీ వర్గాల సమాచారం అందుతోంది.

# పెందుర్రు లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**కృత్తివెన్ను,జనవరి 17 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం పెందుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-98 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులతో పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో మొత్తం సుమారుగా 70 మంది మిత్రులు ఒకే చోట చేరి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సందడి చేశారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు చాటుకున్నారు. దశాబ్దాల తర్వాత కలుసుకున్న మిత్రులు తమ చిన్ననాటి అల్లరి పనులను, పాఠశాలలో వారు చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటూ రోజంతా, ఆనాడు తమతో చదువుకున్న తోటి మిత్రులతో పాటు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు...









గుడివాడ యన్ టి ఆర్ స్టేడియంలో ఈ నెల 19 నుండి 23 వరకు జరుగనున్న జాతీయ స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలకు ఆతిధ్య ఆంధ్రప్రదేశ్ / కృష్ణా జిల్లాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటికే మధ్యప్రదేశ్, జమ్మూ కాష్మీర్, ఢిల్లీ, చత్తీస్ గడ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, రాజస్థాన్, పంజాబ్, సి.బి.యస్.ఇ బాలికల జట్లు గుడివాడ చేరుకోగా ఆదివారం ఉదయానికి తెలంగాణ, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, చండిఘర్, గుజరాత్, బీహార్, హర్యాన, కేరళ, ఉత్తరాఖాండ్ జట్లు క్రీడాప్రాంగణానికి చేరుకుంటాయి.

–గుడివాడ,జనవరి 17 (వార్తాప్రభ) :

# అగ్ని ప్రమాద బాధితులకు జనసేన నిత్యవసర సరుకులు పంపిణీ



**రౌతులపూడి,జనవరి 17 (వార్తాప్రభ) :** కాకినాడఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద బాధితులకు దుస్తువులు, పెట్టెలు, నిత్యవసరాలు పంపిణీ చేశారు.

# 23 వరకు బేతవోలు రైల్వే గేటు మూసివేత

**గుడివాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** గుడివాడ స్టేషన్ గేట్ వద్ద ఉన్న బేతవోలు రైల్వే గేట్ లో ట్రాక్ మరమ్మత్తుల (ట్రాక్ రిపేర్స్) నిమిత్తం.. రైల్వే గేట్‌ను తాత్కాలికంగా 17వ తేదీ నుండి 23వ తేదీ వరకు మూసివేయడం జరుగుతుందని గుడివాడ ట్రాఫిక్ పి ఎస్ ఎస్ఐ నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందువలన ఆ కాల వ్యవధిలో ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులు దయచేసి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమ గమ్యస్థానాలకు చేరుకోవలసిందిగా కోరారు. వాహనదారులు పోలీసుల సూచనలను పాటిస్తూ, ట్రాఫిక్ అంతరాయం లేకుండా సహకరించగలరని నాగరాజు ఈ సందర్భంగా కోరారు.


# 19న వీరాంజనేయ స్వామి ఆలయ షాపులు అద్దెకు వేలం

**గుడివాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** బంటుమిల్లి రోడ్‌లో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము -మేదర బజార్ లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లో ఆరు షాపులు ది 19.01.26 సోమవారం మధ్యాహ్నం 3గంటలకి గంటలకి దేవాదాయశాఖ అధికారులు చే బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆసక్తిగలవారు నిబంధనలకు అనుగుణంగా పాటలో పాల్గొనాలనీ, మిగిలిన వివరములు దేవాలయం వద్ద అడిగి తెలుసుకోవాలన్నారు.

# అన్న ఎన్టీఆర్ అందరికీ ఆదర్శనీయుడు..

● అభివృద్ధికి మార్గదర్శి ఎన్టీఆర్... ● సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న ఎన్టీఆర్

●టీడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్






**అమరావతి,జనవరి 17 (వార్తాప్రభ) :** తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు యుగపురుషుడు అన్న ఎన్టీఆర్ అని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ ఎప్పటికీ నిలిచిపోతారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం అన్నా నందమూరి తారక రామారావు విశ్వంగా చేసిన కృషిని ఎవరూ మర్చిపోలేరని. బాబు పట్టిన సిద్ధాంతాలను ప్రక్కన పెట్టి "పేదవాడే దేవుడని సమాజమే దేవాలయం అని" పేదవాడికి పట్టడం పెట్టి వారి కష్టాలు తీర్చడమే సిద్ధాంతంగా ఎంచుకొని, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త రక్తాన్ని ఎక్కించిన ఘనత కూడా నందమూరి తారక రామారావుగారికి దక్కుతుంది. అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత రాష్ట్ర ప్రజలలో రాజకీయ చైతన్యం విశేషంగా పెరిగింది. దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ నిర్మించిన పాత్ర గర్వకారణం. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు పూర్వం ఈ రాష్ట్రాన్ని 35 సంవత్సరాలు కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను పక్కనపెట్టి ప్రజల కోసం కనీస అవసరాలు కూడా కల్పించకుండా లంచగొండితనాన్ని దౌర్జన్యాలను చేస్తూ. చట్టాలను చుట్టాలుగా చేసుకుని రౌడీలతో రాజ్యమేలుతూ సామాన్యుడికి న్యాయం అందకుండా చేసి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని మంట గొలిపింది. సామాన్యుడికి జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కోవాలని ప్రజా శ్రేయస్సే పరమావధిగా తన కోట్లాది రూపాయల ఆదాయాన్ని సైతం ప్రక్కన పెట్టి తెలుగుదేశం పార్టీని 1982లో స్థాపించిన మహనీయులు డాక్టర్ నందమూరి తారక రామారావు గారు. తొమ్మిది నెలల అతి స్వల్ప కాలంలో 23 జిల్లాలను ఒక ప్రభంజనంలా కలయ తిరిగి నూతన చరిత్ర సృష్టించారన్నారు. ప్రజాస్వామ్యం అంటే ఏమిటో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి 35 సంవత్సరాల కాంగ్రెస్ రాక్షస పాలనను చిత్తుచిత్తుగా ఓడించి ప్రజారాజ్యం స్థాపించిన యుగపురుషుడు మన నందమూరి తారక రామారావు గారు. బూజుపట్టిన సిద్ధాంతాలను ప్రక్కన పెట్టి పేదవాడికి పట్టెడన్నం పెట్టి వారి కష్టాలను తీర్చడమే సిద్ధాంతముగా తెలుగుతల్లి కంటనీరు పెట్టకుండా పాలించడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ స్థాపించిన మహనీయులు అన్న నందమూరి తారకరామారావు గారు. పార్టీ లక్ష్యాలకోసం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కృషిచేస్తు న్నారు, వారి వారసులైన నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి ఎంతగానో సాధించారు,తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం పూర్వం ఈ రాష్ట్రాని 35 సంవత్సరాలు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ, పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను పక్కనపెట్టి ప్రజల కోసం కనీస అవసరాలు కూడా కల్పించకుండా, లంచగొండితనాన్ని దౌర్జన్యాలను వెన్ను చట్టాలను చుట్టాలుగా రౌడీలతో రాజ్యం చేస్తూ సామాన్యుడికి న్యాయం అందకుండా చేస్తూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పాలకుల వద్ద పొద్దున పెట్టిన వేళ.. తెలుగునాట రాముడిగా కృష్ణుడిగా, కోట్లాదిమంది అభిమానుల హృదయాలను చూరగొన్న అన్న నందమూరి తారక రామారావు గారు, ప్రజల బాధలను చూసి చలించి, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడాలని సామాన్యునికి జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కోవాలనే ప్రజాశ్రేయస్సే పరమార్ధంగా తన కోట్లాది రూపాయల ఆదాయాన్ని సైతం పక్కనపెట్టి తెలుగు దేశం పార్టీ స్థాపించిన మహనీయులు తొమ్మిది నెలలో అతి స్వల్పకాలంలో 23, జిల్లాల్లోను, ఒక ప్రభంజనం లా కలియ తిరిగి నూతన చరిత్ర సృష్టించి, ప్రజాస్వామ్యం అంటే ఏమిటో ప్రజలకు చైతన్యం తీసుకువచ్చి 36 సంవత్సరాల కాంగ్రెస్ రాక్షస పాలన చిత్తుచిత్తుగా ఓడించి, ప్రజారాజ్యం స్థాపించిన యుగపురుషుడు, మన నందమూరి తారక రామారావు గారు, బూజుపట్టిన సిద్ధాంతాలను ప్రక్కన పెట్టి "పేదవాడే దేవుడని", "సమాజమే దేవాలయమని" పేదవాడికి పట్టెడన్నం పెట్టి వారి కష్టాలను తీర్చడమే సిద్ధాంతంగా, (తెలుగుతల్లి కంటనీరు పెట్టకుండా పాలించడమే ధ్యేయంగా) తెలుగు జాతి తలెత్తుకు తిరుగునట్టు చేయడమే లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు మనసా, వాచా, కర్మణా, కొరుతూ పదిహేను పరిపాలనకు సరికొత్త భాష్యం మన తారక రాముడు. రాష్ట్రంలో అవినీతి అక్రమాలు దౌర్జన్యాలను ప్రజలు రాక్షస పాలన అనుభవిస్తున్నారు చేసేందుకే శ్రీ ఎన్టీ రామారావు గారి చంద్రబాబు నాయుడు గార్కు ఈ రాష్ట్రానికి చేసిన సేవలు ఎవ్వరూ మర్చిపోలేరన్నారు నారా చంద్రబాబు నాయుడు పార్టీని ముందుకు తీసుకు వెళుతూ అనేకమంది రాజకీయ నాయకులను తయారు చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీకి చంద్రబాబుకి దక్కింది. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనన్న అని ప్రజలు కొనియాడారు. నారాచంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో దేశంలోనే సాగిస్తున్న సాగిస్తున్న ఘన విజయాలు యావత్ ప్రపంచ దృష్టికి ఆకర్షిస్తున్నాయనటంలో సందేహం లేదు. ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా ఇదే ఘనమైన నివాళి జోహార్ ఎన్టీఆర్ కు. ఎన్టీఆర్ వర్ధంతి 30 వర్ధంతి సందర్భంగా మహనీయులు యుగపురుషుడు అన్న ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

# ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

●ఇది చరిత్రలో నిలిచిపోయే ఘట్టం ● వాడవాడలా భాగస్వాములు కావాలి ● -సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ ●ఇంటికొకరు పార్టీ శ్రేణులు నూతనుత్తేజంతో కదలిరావాలి ●కోటి మందికి చేరేలా శతాబ్ది ఉత్సవాల ప్రచారం ●బస్సులు, వాహనాలు, రైళ్ల ఏర్పాట్లు ● -సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య





**విజయవాడ,జనవరి 17 (వార్తాప్రభ) :** ఖమ్మంలో ఈనెల 18వ తేదీన జరగనున్న సీపీఐ శతాబ్ధి వార్షికోత్సవ భారీ బహిరంగ సభ, ప్రదర్శన ఒక చారిత్రాత్మకంగా నిలవనుందని, ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు ఉత్సాహంగా తరలిరావాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జూమ్ ద్వారా జరిగింది. విజయవాడ చంద్రం బిల్డింగ్స్ నుంచి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ జల్లి విల్సన్, వివిధ జిల్లాల నుంచి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జల్లి విల్సన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ, ఖమ్మం బహిరంగ సభకు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా ఏర్పాట్లు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. రాయలసీమ వంటి దూర ప్రాంతాల నుంచి వచ్చేందుకు రైళ్ల ఏర్పాట్లు చేసిన అక్కడి జిల్లా నాయకత్వం పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. మన పార్టీ శతాబ్ధి ఉత్సవాల్లో పాల్గొనడం ఒక అదృష్టమని, మళ్లీ అలాంటి రోజు తిరిగి రాబోదన్నారు. ఈ జీవితాంతం గుర్తుండే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గతంలో ఏపీ కేంద్రంగా జరిగిన పార్టీ జాతీయ సభలకు తెలంగాణ రాష్ట్రం నుంచి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఖమ్మం బహిరంగ సభ ప్రాంగణానికి, ప్రదర్శనకు సకాలంలో ప్రజలు చేరుకోవాలని కోరారు. రైళ్ల ద్వారా వచ్చే ఆయా జిల్లాల నాయకులంతా ఖమ్మం జిల్లాలోని నయాబజార్ కళాశాల, శ్రీశ్రీ విగ్రహం, పెవిలియన్ గ్రౌండ్ (జనసేవాదళ్ వలంటీర్లు) నుంచి జరగబోయే ప్రదర్శనలకు మన నాయకత్వం బాధ్యత వహించాలని సూచించారు. ఖమ్మంలో 18న జరిగే ప్రదర్శన, బహిరంగ సభ విజయవంతానికి సమన్వయంగా కృషి చేయాలని కోరారు. బహిరంగ సభ అనంతరం, 19న పార్టీ జాతీయ కౌన్సిల్ జరుగుతుందన్నారు. 20న జరిగే పార్టీ జాతీయ సెమినార్‌లోను మన రాష్ట్ర నాయకత్వం, జిల్లా కార్యదర్శులు పాల్గొనాలని కోరారు. తప్పకుండా పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో ఖమ్మం సభ విజయవంతం అయ్యేంత వరకు శ్రమించాలని కోరారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ, తొలుత పార్టీ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభకు, ప్రదర్శనకు ఒక నూతనుత్తేజంతో ఇంటికొకరు చొప్పున పార్టీ శ్రేణులు హాజరు తరలి రావాలన్నారు. వందేళ్ల చరిత్ర గలిగిన కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి మరింత స్ఫూర్తినిచ్చేలా రాష్ట్రం నలుమూలల నుంచి కదంతొక్కాలని కోరారు. మన పార్టీ శతాబ్ధి ఉత్సవాల సభకు రైళ్లు, బస్సులు, వాహనాల ద్వారా తరలివెళ్తూనే, మరోవైపు సోషల్ మీడియా( ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్టాగామ్) వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. చలో ఖమ్మం పేరుతో రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, కడప, ఏలూరులో కళాజాతా ప్రదర్శనల ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసినట్లు తెలిపారు. ఉత్తరాంధ్రంలోని పార్వతీపురం, అల్లూరి, విజయనగరం, అనకాపల్లి తదితర జిల్లాల నుంచి ప్రజలు తరలివచ్చేందుకు సమీకరణ జరిగిందన్నారు. రాజమండ్రి, కాకినాడ నుంచి బస్సుల ద్వారా వచ్చేందుకుగాను ఆయా జిల్లా నాయకత్వం ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఏలూరు జిల్లా నుంచి దాదాపు 3వేల మంది సమీకరణతో భారీగా ఖమ్మం సభకు హాజరుకానున్నారని వివరించారు. కృష్ణాజిల్లా నుంచి కార్లు, రైళ్ల ద్వారాను, విజయవాడ నగరం నుంచి రైళ్లు, బస్సుల ద్వారా తరలిరానున్నారని, గుంటూరు జిల్లా నుంచి 1500 మంకి తగ్గకుండా తరలిరానున్నారని వివరించారు. ప్రకాశం జిల్లా నుంచి రైలు ద్వారా ఒంగోలు పరిసర ప్రాంత నియోజకవర్గాల నుంచి వచ్చేలా ప్రణాళిక ఉందన్నారు. బాపట్ల, పల్నాడు జిల్లాల నుంచి రైళ్లు, బస్సుల ద్వారా రానున్నారని వివరించారు. నెల్లూరు, తిరుపతి, కడప తదితర జిల్లాల నుంచి రానున్నారని వివరించారు. మొత్తంగా వాహనాలు,రైళ్లు, బస్సుల ద్వారా 14వేల మందికిపైగా తరలివచ్చే అవకాశముందని వివరించారు. సభకు వచ్చే పార్టీ శ్రేణుల కోసం భోజన, అల్పాహార ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. అనంతపురం, కర్నూలు, కడప నుంచి 3 రైళ్ల ద్వారా పార్టీ శ్రేణులు తరలిరానున్నారన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీశ్ మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతం నుంచి ఖమ్మం బహిరంగ సభకు రైళ్ల ద్వారా వెళ్లే ప్రాంతాలను వివరిస్తూ, ఆయా మార్గాలకు పార్టీ శ్రేణులు చేరుకునేలా తగిన సూచనలిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ, గుంటూరు జిల్లా నుంచి కార్లు, రైళ్లు, బస్సుల ద్వారా వచ్చేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. బహిరంగ సభకు వచ్చే పార్టీ శ్రేణులను తనతోపాటు స్థానిక నాయకత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ మాట్లాడుతూ అన్ని జిల్లాల నుంచి వచ్చే పార్టీ శ్రేణులంతా ఖమ్మంలో జరిగే ప్రదర్శన, బహిరంగ సభలో ఖచ్చితంగా పాల్గొనేలా ఆయా జిల్లా నాయకత్వం సీరియస్‌గా దృష్టి పెట్టాలని కోరారు. పార్టీ శతాబ్ధి ఉత్సవాల్లో పాల్గొనడటం మనందరికీ ఒక గర్వకారణంగా నిలుస్తుందన్నారు. జల్లి విల్సన్ మాట్లాడుతూ 18న జరిగే ఖమ్మం బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ నుంచి మనం పెద్దఎత్తున హాజరు కావాలిసిన అవసరముందని తెలిపారు. మనమంతా ఒక నూతనుత్తేజంతో ముందుకు వెళ్లాలని కోరారు. ఖమ్మం బహిరంగ సభను నూతనుత్తేజంతో తరలివెళ్లాలని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు మధ్యలో ఉన్న ఖమ్మం మనకెంతో దగ్గరగా ఉందని, పార్టీ శ్రేణులంతా క్రమశిక్షణతో హాజరు కావాలని కోరారు. ఆయా జిల్లాల నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శులు మాట్లాడుతూ, ఖమ్మం బహిరంగ సభకు తరలివచ్చే ఏర్పాట్లను వివరించారు.

# యాదవ రాజు శ్రీకృష్ణదేవరాయలు జయంతి ఉత్సవాలు

–బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు "భేరి"




**హైదరాబాద్, జనవరి 17 (వార్తాప్రభ) :** యాదవులు రాజ్యాలు ఏలినారు, బీసీలు రాజ్యాలు ఏలినారు మరి ఇప్పటికైనా యాదవులు బీసీలు ఏకమై రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చినారు బేరి రామచందర్ యాదవ్. శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ భవన్ లో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు.శ్రీ కృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్యానికి చెందిన గొప్ప చక్రవర్తి, ఆయన పాలనలో సామ్రాజ్యం అత్యున్నత స్థాయికి చేరింది, ఆయన ఆంధ్ర భోజుడిగా, సకల కళా వల్లభుడిగా ప్రసిద్ధి చెందారు, ఆయన ఆస్థానంలో అష్టదిగ్గజ కవులు ఉండేవారు, అలాగే ఈయన 'ఆముక్తమాల్యద' వంటి గొప్ప గ్రంథాలను రచించారు, ఆయనను గొప్ప రాజుగా, సాహితీ ప్రియుడిగా తెలుగు ప్రజలు అభిమానిస్తారు అని వీరి పాలనలో విజయనగర సామ్రాజ్యము అత్యున్నతస్థితికి చేరుకున్నదని కృష్ణరాయలను తెలుగు, కన్నడ ప్రజలు భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో ఒకడిగా అభిమానిస్తారు. ఆంధ్ర భోజుడుగా, సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా, కన్నడ రాజ్య రమారమణగా అతడు కీర్తించబడినాడు అని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కే నరసింహ యాదవ్, బిసి యువజన నాయకులు బేరి చంద్రశేఖర్ యాదవ్, బేరి సహస్ర యాదవ్,, మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు కోసం నిర్మించిన భవనంలో యూనియన్ కార్యాలయాన్ని తక్షణమే ఖాళీ చేయించాలి - లంకిశెట్టి డిమాండ్

**మచిలీపట్నం,జనవరి 17 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ సేవా సంస్థ రోటరీ క్లబ్ 2003 జూన్ 27వ తేదీన లక్షల రూపాయలు కేటాయించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మచిలీపట్నంలో ప్రతిరోజు గర్భిణీ స్త్రీలకు అందుబాటులో ఉండే విధంగా పరిచారుకుల పాకశాల మరియు చిన్నారుల స్నానాలు గదిని ఏర్పాటు చేసిన భవనమును చట్ట వ్యతిరేకంగా దాత ఆశయాలను తుంగలోకి తొక్కి ఆ భవనంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ బిల్డింగ్ గా ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ప్రశ్నించారు. శనివారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ రోగుల కోసం నిర్మించిన బిల్డింగులో యూనియన్ బిల్డింగ్ ఏర్పాటు చేయడం ఆ బిల్డింగులో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కి కేటాయించిన కుర్చీలను ఉపయోగించుకోవడం ఇది అధికార దుర్వినియోగం కాదా అని బాలాజీ ప్రశ్నించారు. ఈ అక్రమ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారి తక్షణ విచారణ జరిపించాలని బాలాజీ కోరారు. యూనియన్ బిల్డింగును ఖాళీ చేయించి దాతలు ఏ ఉద్దేశంతో బిల్డింగ్ నిర్మించారో ఆ ఉద్దేశం నెరవేరే విధంగా చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు. చాలామంది చంటి పిల్లలకు స్నానాలు చేయించడానికి తగిన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని గర్భిణీ స్త్రీలకు ప్రసవించిన తర్వాత వారి కొరకు



పత్యంతో కూడిన వంటకాలు చేయడానికి సదుపాయాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్న విషయం అధికారులకు కనిపించటం లేదా అని బాలాజీ ప్రశ్నించారు. జిల్లా ముఖ్య కేంద్రంలో ప్రధాన ఆస్పత్రిలో అంబులెన్సులు అన్నివేళలా అందుబాటులో ఉంచాలని కూడా బాలాజీ డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో లోపల అంబులెన్సులు అందుబాటులో లేకపోవడం వలన ఆసుపత్రి బయట ప్రైవేటు అంబులెన్సులు ఎక్కువ సంఖ్యలో ఉండి వేలాది రూపాయలు రోగుల నుండి వసూలు చేస్తున్నారని దీనిపై కూడా చర్యలు తీసుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు.

# అగ్ని ప్రమాద బాధితులకు జనసేన నిత్యవసర సరుకులు పంపిణీ



**రౌతులపూడి,జనవరి 17 (వార్తాప్రభ) :** కాకినాడఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద బాధితులకు దుస్తువులు, పెట్టెలు, నిత్యవసరాలు పంపిణీ చేశారు.

# తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహనీయుడు శ్రీకృష్ణ దేవరాయలు..

● అఖిల భారత యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో శ్రీకాకుళం లోని ఆముక్తమాల్యద మండపంలో ఘనంగా శ్రీకృష్ణ దేవరాయల జయంతి వేడుకలు. ●రాజధాని ప్రాంతంలో శ్రీకృష్ణ దేవరాయల స్మృతి చిహ్నం ఏర్పాటుకు వినతి.






**పామర్రు /అవనిగడ్డ,జనవరి 17 (వార్తాప్రభ) :** దేశ భాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాష ఔన్నత్యాన్ని ,బాషలోని మాధుర్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పి తెలుగు వల్లభుడుగా , బాషా పరిరక్షకునిగా భాషాభివృద్ధికి విశేష కృషి చేసిన విజయనగర సామ్రాజ్యాధిపతి శ్రీకృష్ణ దేవరాయల ఖ్యాతి అజరామరమని అఖిల భారత యాదవ మహా సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ బొడ్డు రమేష్ యాదవ్, పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ గొరిపర్తి శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నాని యాదవ్ లు కొనియాడారు.ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కాకుళేశ్వర స్వామి (ఆది ఆంధ్ర మహా విష్ణువు ఆలయం) వారి ఆలయ ప్రాంగణంలోని ఆముక్తమాల్యద మండపంలో కొలువుదీరిన శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం వద్ద శ్రీకృష్ణ దేవరాయల జయంతి వేడుకలు అఖిల భారత యాదవ మహా సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహా సంఘం ప్రతినిధులు విజయనగర సామ్రాజ్యాధిపతి శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మహా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ స్వామి వారి ఆదేశానుసారం శ్రీకృష్ణ దేవరాయలు ఆముక్తమాల్యద గ్రంథ రచన చేసిన చోటే ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించడం పూర్వజన్మ సుకృతంగా పేర్కొన్నారు. శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవులతో తెలుగు సాహిత్యం పతాకస్థాయికి చేరిందని వివరించారు. జనరంజక సుపరిపాలకుడిగా,కవిగా ,కళాపోషకునిగా, దేవాలయాల, తెలుగు భాష పరిరక్షకునిగా,వీరుడిగా చరిత్రక నేపథ్యం ఉన్న శ్రీకృష్ణ దేవరాయల స్మృతి చిహ్నం రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శ్రీకృష్ణదేవరాయులు సహా చారిత్రక నేపథ్యం గల యాదవ ప్రముఖుల జీవన విశేషాలు భవిష్యత్ తరాలకు తెలిసేలా స్మృతి చిహ్నం లో గ్రంథాలయం , మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు.ఆ దిశగా తమ మహా సంఘం కృషి చేస్తోందని చెప్పారు.సాహిత్యం , రాజనీతి తదితర అంశాల్లో శ్రీకృష్ణ దేవరాయల పేరిట అవార్డు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహా సంఘం నాయకులు బొడ్డు రాధాకృష్ణ యాదవ్ తో పాటు సంఘం స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేసిన రూరల్ పోలీసులు...



**నూజివీడు,జనవరి 17 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని తుక్కులూరు బైపాస్ వద్ద శనివారం రూరల్ సీఐ కొప్పిశెట్టి రామకృష్ణ వాహనాల తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న వారిని అలాగే త్రిబుల్ రైడింగ్ సెల్ఫోన్ డ్రైవింగ్ సరి అయిన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోనికి తీసుకుని వారికి కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ రామకృష్ణ. తల్లిదండ్రులు ఎవరు కూడా మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వకూడదని అలా ఇచ్చిన ఎడల వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని హెచ్చరించారు. హెల్మెట్ లేని వారికి అపరాధ రుసుము విధించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తున్న సిఐ రామకృష్ణ తెలిపారు.

# నందకిషోర్ కు ప్రముఖుల అభినందన



**పామర్రు,జనవరి 17 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని రిమ్మనపూడి గ్రామానికి చెందిన కంచర్ల నందకిషోర్ నిబద్ధత కలిగిన వ్యక్తి అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం గ్రామంలో ఎమ్మెల్యే కుమార్ రాజా గ్రామస్తులతో కలిసి నాటా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా కంచర్ల నందకిషోర్ ను సన్మానించి మాట్లాడారు. సమాజ స్పృహ, సేవా, నిబద్ధత, జన్మభూమి పై అభిమానం కలిగిన వ్యక్తి నందకిషోర్ అని కొనియాడారు, అనంతరం ఎమ్మెల్యే కుమార్ రాజా తో కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ప్రముఖ సినీ డైరెక్టర్ కోదండరామిరెడ్డి, బి గోపాల్, మ్యూజిక్ డైరెక్టర్ శర్మ, తానా అధ్యక్షుడు కోమటి జయరాం, తదితరులు నందకిషోర్ ను అభినందించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188